Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్ట్‌లుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్కూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను

• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 349 | హైదరాబాద్ | గురువారం 05 నవంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR



రేవంత్ రెడ్డి 'ఈఎంఐ ముఖ్యమంత్రి'

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, నవంబరు 04 (ప్రజాతీర్పు)

తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఢిల్లీ పార్టీల వల్ల తెలంగాణకు ఎలాంటి న్యాయం జరగదని, కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒకటేనని విమర్శించారు. ఢిల్లీ నాయకుల ముందు తెలంగాణ నాయకులు వణుకుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ రెండు పార్టీలను మరోసారి నమ్మితే తెలంగాణను ఢిల్లీకి లేదా గుజరాత్‌కు అమ్మేస్తారని ఆరోపించారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..'తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రియాంక గాంధీ బౌన్సర్లు నెట్టివేసే పరిస్థితి వచ్చింది. అమిత్ షా ముందు బండి సంజయ్ బౌన్సర్ కంటే దారుణంగా తయారయ్యారు. కేంద్ర మంత్రిగా ఉండి కరీంనగర్ ప్రజల గౌరవాన్ని దిగజార్చవద్దు. అమిత్ షా తెలంగాణకు వచ్చి చేతులు ఊపుకుంటూ -2వ పేజీలో



కాపాడేందుకు వెళ్లి..

బోట్లు తిరగబడి.. వరదలో కొట్టుకుపోయిన వైనం

- మత్స్యకారులను కాపాడేందుకు వెళ్లిన 10 మంది సిబ్బంది, స్థానికుడు ఒకరు
- రాత్రి 3.00 గం.కు ఐదుగురు సురక్షితంగా బయటకు రాగా మరో ముగ్గురు క్షేమంగా ఉన్నారంటున్న అధికారులు
- ముగ్గురి ఆచూకీపై ఆందోళన
- లైఫ్‌జాకెట్లు ధరించడంతో ప్రాణాపాయం ఉండదని అంచనా
- మత్స్యకారులను రక్షించేందుకు వెళ్తున్న సిబ్బంది.. ఈ పడవలే బోల్తాపడ్డాయి



ఖమ్మం, నవంబరు 04 (ప్రజాతీర్పు)

ఆపన్నులను ప్రాణాలకు తెగించి రక్షించే దళానికే కష్టకాలమొచ్చింది. ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలకు పొంగి పొర్లుతున్న ఓ చెరువులో చిక్కుకున్న మత్స్యకారులను కాపాడేందుకు వెళ్లిన రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్)లోని పది మంది సిబ్బంది, ఓ స్థానికుడు ప్రమాదంలో పడ్డారు. వీరు ప్రయాణిస్తున్న సేఫ్టీబోట్లు బోల్తా పడడంతో అందరూ నీటిలో కొట్టుకుపోయారు. కొంతసేపటి తర్వాత వీరిలో కొందరు సురక్షితంగా ఉన్నట్లు సమాచారం వచ్చిందని అధికారులు చెబుతున్నారు. రాత్రి 3.00 గం. వరకు ఐదుగురు సిబ్బంది సురక్షితంగా బయటకు రాగా, ముగ్గురి సమాచారం తెలియగా, మరో ముగ్గురి పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవుతోంది. వరదలో చిక్కుకున్న మత్స్యకారులు సురక్షితంగా ఒడ్డుకు రాగా.. వారిని కాపాడేందుకు వెళ్లిన సిబ్బంది ఆచూకీ గల్లంతైంది. వారిని ఎలాగైనా సురక్షితంగా తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి -2వ పేజీలో



అమెరికాలో నీలి సునామీ

- మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్‌కు ఘోర పరాభవం
- డెమొక్రాట్లకు పట్టం కట్టిన అమెరికన్ ఓటర్లు
- హౌస్, సెనేట్ రెండింటిలోనూ డెమొక్రాట్లకే ఆధిక్యం.
- 38 ఏళ్ల తరువాత టెక్సస్‌లో.. 94 ఏళ్ల తరువాత కాన్సస్‌లో విజయం
- రిపబ్లికన్ల కంచుకోటలకూ బీటలు

వాషింగ్టన్: నిలకడలేని మాటలు, పొంతనలేని విధానాలు, కొన్ని దేశాలపై ద్వేషం వంటి అనేకానేక వేషాలేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఓటర్లు గట్టిగానే బుద్ధి చెప్పారు. అధ్యక్ష ఎన్నికలు కానప్పటికీ -2వ పేజీలో

నగరం.. దాహం.. దాహం

- హాస్టల్ లలో తీవ్ర కొరత
- సెలవులు ఇచ్చిన కొన్ని హాస్టళ్లు
- ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)



హైదరాబాద్ నగరంలో 'ఎల్ నినో' ప్రభావంతో తలెత్తిన తీవ్ర నీటి కొరత విద్యాసంస్థలు, హాస్టళ్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నీటి సంక్షోభం కారణంగా పలు రెసిడెన్షియల్ కళాశాలలు విద్యార్థులకు తాత్కాలిక సెలవులు ప్రకటించగా, ఉస్మానియా విశ్వవిద్యాలయం కూడా ముందస్తు అప్రమత్తత చర్యలు చేపట్టింది. మాదాపూర్, చుట్టుపక్కల ప్రాంతాల్లోని శ్రీచైతన్య, నారాయణ కళాశాలల రెసిడెన్షియల్ క్యాంపస్‌లు దీపావళి వరకు తాత్కాలిక సెలవులను ప్రకటించాయి. మాదాపూర్, అయ్యప్ప సొసైటీ పరిధిలోని దాదాపు 10 నారాయణ జూనియర్ కాలేజీలు, పలు శ్రీచైతన్య బ్రాంచ్‌లు కూడా సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇళ్లకు పయనమయ్యారు. మంగళవారం సాయంత్రం లేదా బుధవారం ఉదయంలోగా విద్యార్థులను తీసుకెళ్లాలని కాలేజీ యాజమాన్యాలు తల్లిదండ్రులకు సర్కులర్లు జారీ చేశాయి. దీంతో హైటెక్ సిటీ మెట్రో స్టేషన్‌లతో పాటు ప్రధాన ప్రాంతాల్లో విద్యార్థుల రద్దీ కనిపిస్తోంది. తాగునీరు, వంటగది అవసరాలు, స్నానాలు, ఇతర నిత్యవసర అవసరాలకు నీరు అందక రెసిడెన్షియల్ క్యాంపస్‌లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఇప్పటివరకు ప్రైవేట్ వాటర్ ట్యాంకర్లపై ఆధారపడి అవసరాలు తీర్చుకుంటున్నప్పటికీ.. ట్యాంకర్ ఆపరేటర్లపై అధికారులు చర్యలు తీసుకోవడంతో సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో కాలేజీలకు సెలవులు ప్రకటించాల్సి వచ్చింది. దీపావళి వరకు సెలవులు ప్రకటించినప్పటికీ, పునఃప్రారంభ తేదీని త్వరలో తెలియజేస్తామని యాజమాన్యాలు వెల్లడించాయి. అయితే, విద్యార్థుల చదువుకు ఎలాంటి -2వ పేజీలో



కేంద్రం, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ, హైదరాబాద్, నవంబరు 04 (ప్రజాతీర్పు)

కేంద్ర ఎన్నికల కమిషనర్ , ఇతర ఎన్నికల కమిషనర్లకు విధి నిర్వహణలో తీసుకున్న నిర్ణయాలపై జీవితకాలం న్యాయపరమైన చిక్కుల నుంచి రక్షణ కల్పించేలా తెచ్చిన 2023 చట్టంపై సుప్రీంకోర్టు స్పందించింది. ఆ చట్టంలోని సెక్షన్ 16పై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి అత్యున్నత ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.2023 ప్రధాన ఎన్నికల కమిషనర్ చట్టంలోని సెక్షన్ 16 రాజ్యాంగ విరుద్ధమని సవాల్ చేస్తూ ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఆ పిటిషన్‌పై భారత ప్రధాన జస్టిస్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహనాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది అరుణ్ కుమార్ అగ్రవాల్ ఈ పిటిషన్‌ను దాఖలు చేయగా, ఆయన తరఫున న్యాయవాది నేహా రాథీ వాదనలు వినిపించారు.2023 చట్టంలోని సెక్షన్ 16 ప్రకారం.. సీఈసీ, ఈసీలుగా పనిచేస్తున్న, పదవీ విరమణ పొందిన అధికారులకు, వారు తమ అధికారిక విధుల్లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి సివిల్, క్రిమినల్ చర్యల నుంచి సంపూర్ణ రక్షణ కల్పించబడింది. అయితే, ఈ నిబంధనను -2వ పేజీలో



'సదర్' తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక

- సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాం
- రాష్ట్రంలో గొల్ల కులస్తులకు సముచిత స్థానం
- సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబరు 04 (ప్రజాతీర్పు)

సదర్ సమ్మేళనం యాదవులకే కాదని, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆత్మగౌరవ ప్రతీక అని..ఇది అద్భుతమైన కార్యక్రమమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదవుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారికి తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద శ్రీ కృష్ణ సదర్ సమ్మేళనం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో తాము కులగణన చేసి చూపించామని, తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా కులగణన నిర్వహించామన్నారు. మూసీ అభివృద్ధి, మెట్రో విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని ముందుకు -2వ పేజీలో

కరువు.. ఉపశమనం

- నేటి కేబినెట్ భేటీలో సర్కారు కీలక నిర్ణయాలు!
- సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన భేటీ కానున్న మంత్రివర్గం
- కరువుపై ఉప సంఘం నివేదిక, అఖిలపక్షం అభిప్రాయాలపై చర్చ
- ఢిల్లీకి అఖిలపక్షం, తేదీ ఖరారుపై నిర్ణయాలు!
- మునిసిపాలిటీల్లో కొత్తగా 800 పోస్టులు
- ఎస్సీ, ఎస్టీ కమిషన్లు ఇక వేర్వేరు.. ఆర్డినెన్స్‌కు ఆమోదం
- గ్లోబల్ సమ్మిట్‌పైనా మంత్రులతో సీఎం సమావేశం

హైదరాబాద్, నవంబరు 04 (ప్రజాతీర్పు)



రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సచివాలయంలో గురువారం సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, తీసుకోవాల్సిన ఉపశమన చర్యలపై ఈ భేటీలో కీలక నిర్ణయాలు -2వ పేజీలో



మోదీ దేశద్రోహి..

ఐదు నిమిషాల్లో నిరూపిస్తా

- ఎన్డీటీవీ వేదికపై చర్చిద్దామంటూ రాహుల్ గాంధీ సవాలు
- పార్లమెంట్‌లో చర్చిద్దామన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: నవంబరు 04 (ప్రజాతీర్పు)

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి బహిరంగంగా సవాలు -2వ పేజీలో

‘సదర్’ తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లాల్సిన అవస రం ఉందని, ఇందుకు యాదవుల సహకారం ఉండాలని కోరారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటి గోల్కొండ కోట ఒకనాటి గొల్లకొండ అని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. యాదవుల సహకారంతోనే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించాలన్న ఆలోచన చేయలేదని, గొల్ల కులస్తులు కోరగానే రాష్ట్ర పండుగగా ప్రకటించామని, సదర్ సమ్మేళనం నిర్వహణకు రూ.5 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. తమ ప్రభుత్వంలో గొల్ల కులస్తులకు సముచిత స్థానం కల్పించామని రేవంత్‌రెడ్డి అన్నారు. అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభ సభ్యుడిగా, నవీన్ యాదవ్‌కు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించామని, ఈశ్వరమ్మ యాదవ్‌ను యాదగిరిగుట్ట బోర్డు సభ్యురాలిగా నియమించామని వివరించారు. యాదగిరిగుట్ట గోశాలలో గోసంరక్షణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో యాదవుల వాటా వారికి దక్కేలా చర్యలు తీసుకుంటామన్నారు. బిహార్‌లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించి, నేరగాళ్ల రాజ్యంగా మారిందని ఆర్జేడీ చీఫ్, బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ విమర్శించారు. నగరంలో తమకు లభించిన అపూర్వ స్వాగతం మనసుకు తాకాయని, ఇంకా చారిత్రక సంప్రదాయం కొనసాగడం ఎంతో ప్రశంసనీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అందరివాడని, అన్ని కులాలను అధ్యయనం చేసి, అందరికీ అన్ని రంగాల్లో లబ్ధి చేకూర్చారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. ఆయన రేవంత్‌రెడ్డి కాదని, రేవంత్ యాదవ్ అని, సందర్భాన్ని బట్టి రేవంత్ యాదవ్, ముదిరాజ్, గౌడ్ అని అన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి, కె. రఘువీర్ రెడ్డి, అఖిలేష్ యాదవ్ సోదరుడు, మాజీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్, మాజీ ఎంపీ కేవీపీ రామచందర్‌రావు, మాజీ మంత్రి కృష్ణయాదవ్, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాపాడేందుకు వెళ్లి..

(మొదటి పేజీ తరువాయి)

భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. అధికారులకు సూచనలిచ్చారు. రాత్రివేళ ప్రతికూల పరిస్థితుల్లోనూ అధికారులు గాలింపు చర్యలు కొనసాగించారు. సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు వద్ద బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు వద్ద చెరువు అలుగు పోస్తుండటంతో బుధవారం మధ్యాహ్నం ఐదుగురు మత్స్యకారులు చేపల వలలు అమర్చడానికి వెళ్లారు. అకస్మాత్తుగా వరద పెరగడంతో వారు ఒడ్డుపైన ఉన్న మత్స్య సహకార సంఘ సభ్యులకు సమాచారమిచ్చారు. బాధితులను రక్షించేందుకు ఒకరు తెప్పపై వెళ్లగా.. మరో చోటు నుంచి వచ్చిన ఇద్దరు మత్స్యకారులు సహా మొత్తం ఎనిమిది మందీ నీటిలో చిక్కుకుపోయారు. ఈ సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ రెస్క్యూ బృందం పడవలపై వెళ్లి ముగ్గురిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. మిగిలిన ఐదుగురు చెరువులోనే చిక్కుకుపోయారు.

ఒడ్డుకు చేరుకున్న మత్స్యకారులతో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

ఐదుగురు మత్స్యకారులను కాపాడటానికి పది మంది సిబ్బంది .. స్థానికుడు ఒకరిని వెంటబెట్టుకొని రాత్రి 7.30 గంటలకు రెండు పడవల్లో బయలుదేరారు. సిబ్బందిలో ఆరుగురు కొత్తగూడెం బెటాలియన్‌కు చెందిన పోలీసులు, మిగిలిన నలుగురు అగ్నిమాపక సిబ్బంది. వీరు వెళ్తున్న పడవలు వరద ఉద్ధృతికి బోల్తా పడడంతో అలుగునీటిలో కొట్టుకుపోయారు. గల్లంతైన వారిలో కొందరు ఒకేచోట ఉన్నారని, తమతో ఫోన్‌లో మాట్లాడారని జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి అజయ్‌కుమార్ తెలిపారు. రాత్రి 2.15 గం.లకు ఒకరిని, రాత్రి 3.00 గం.లకు నలుగురిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మరో ముగ్గురి సమాచారం తెలిసింది. మిగతా ముగ్గురి ఆచూకీపై ఆందోళన నెలకొంది. వారికి లైఫ్ జాకెట్లు ఉండటంతో సురక్షితంగా ఉండవచ్చని భావిస్తున్నారు. కలెక్టర్ రాత్రి 3 గం.ల వరకు ఘటనాస్థలంలో ఉండి పర్యవేక్షించారు. సహాయక చర్యలు నిలిపివేసి ఉ 5.00 గం.లకు మళ్లీ మొదలుపెట్టారు.అంతకుముందు చెరువులో చిక్కుకున్న ఐదుగురు మత్స్యకారులు ఓ మట్టి దిబ్బపైకి చేరుకున్నారు. నీళ్లు కాళ్ల వరకు రావడంతో ఒకరికొకరు చేతులు పట్టుకొని సహాయం కోసం నిరీక్షిస్తున్నారు. వీరిలో కాకర్లపల్లి గ్రామానికి చెందిన నలుగురు, రామనగరానికి చెందిన అనిల్ అనే యువకుడు ఉన్నారు. అనిల్‌కు మినహా అందరికీ ఈత వచ్చు. కానీ అనిల్‌ను వదిలి వెళ్లడం ఇష్టం లేక మిగిలిన నలుగురు కూడా అక్కడే ఉండిపోయారని సమాచారం. రాత్రి 10.30 గంటలకు విజయవాడకు చెందిన ఎన్డీఆర్ఎఫ్ బృందం వీరి వద్దకు చేరుకుంది. రాత్రి 11.20 గంటలకు క్షేమంగా తీసుకొచ్చింది. కలెక్టర్ దివాకర టీఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్‌తో మాట్లాడి సహాయక చర్యలను ఆరా తీశారు.

వరదలో చిక్కుకున్న మత్స్యకారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర టీఎస్ సీఎం, డిప్యూటీ సీఎంల ఆరా..

ఈనాడు, హైదరాబాద్: ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని బేతుపల్లి చెరువులో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది గల్లంతు ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు అన్ని చర్యల్ని ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది గల్లంతైన ఘటనపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా సమీక్షించారు. జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సిబ్బందిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అమెరికాలో నీలి సునామీ

(మొదటి పేజీ తరువాయి)

నవంబరు మూడున జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష డెమొక్రాట్ పార్టీ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించారు. యూఎస్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌తోపాటు సెనేట్‌లో మెజారిటీని సొంతం చేసుకున్న డెమొక్రాట్లు, రిపబ్లికన్ల కంచుకోటలైన కీలక రాష్ట్రాల గవర్నర్ పీఠాలను కైవసం చేసుకుని ‘నీలి సునామీ’సృష్టించారు. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లోని మొత్తం 435 స్థానాలతోపాటు సెనేట్‌లోని 35 ఖాళీలకు నవంబరు మూడున ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. భారతీయ కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం మొదలైన పోలింగ్ కొంచెం అటు ఇటుగా బుధవారం ఉదయం పది గంటల ప్రాంతంలో ముగిసింది. కౌంటింగ్ కూడా ప్రారంభమైంది. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం.. డెమొక్రాట్లు టెక్సస్, నార్త్, సౌత్ కరోలీనాలు, ఒహాయో, కాన్సస్, అయోవా, మెయిన్ స్థానాల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులను ఓడించడం ద్వారా సెనేట్‌లో ఆధిక్యం సంపాదించారు. మరికొన్ని స్థానాల ఫలితాలు ఇంకా వెలువడాల్సి ఉంది. అయితే నికరంగా ఏడు స్థానాల్లో గెలుపు ద్వారా డెమొక్రాట్లు సెనేట్‌లో ఆధిక్యాన్ని ఖరారు చేసుకోవడం గమనార్హం. కడపటి వార్తలందేసరికి సెనేట్‌లో డెమొక్రాట్లు 54, రిపబ్లికన్లు 44 స్థానాలు గెలుచుకున్నారు. మరోవైపు హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లోనూ డెమొక్రాట్లు ఆధిక్యానికి అవసరమైన 218 స్థానాల మార్కును దాటేశారు 435 స్థానాలకు గాను 234స్థానాలు డెమొక్రాట్లు, రిపబ్లికన్లు 139 స్థానాలు గెలుచుకున్నట్లుగా తెలుస్తోంది. ఇంకో 62 స్థానాల్లో కౌంటింగ్ కొనసాగుతోంది. ట్రెండ్ ఇదే మాదిరిగా కొనసాగితే డెమొక్రాట్లు ఏకంగా 245 -- 260 స్థానాలు గెలవవచ్చునని రాజకీయ విశ్లేషకుల అంచనా. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు 2027 జనవరి 3న ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరిస్తారు. హౌస్, సెనేట్‌లతోపాటు జరిగిన 36 రాష్ట్రాల గవర్నర్ ఎన్నికల్లోనూ రిపబ్లికన్లకు ఎదురుదెబ్బే తగిలింది. టెక్సస్ నుంచి గినా హినోజోసా ఒహాయో నుంచి ట్రంప్ మద్దతుదారు, భారతీయ సంతతికి చెందిన వివేక్ రామస్వామిపై ఆమీ యాక్టన్ గెలుపొందారు. అలాగే అమెరికా చరిత్రలోనే మొట్టమొదటి నల్లజాతి గవర్నర్‌గా జార్జియాకు చెందిన కీషా లాన్స్ బాటమ్ విజయం సాధించారు. అయోవాలో డెమొక్రాట్లకు చెందిన రాబ్ శాండ్ గెలుపొందారు.

కంచుకోటలు బద్ధలు...

రిపబ్లికన్ పార్టీ కంచుకోట టెక్సాస్ నుంచి 38 ఏళ్ల తరువాత మొదటిసారిగా డెమొక్రాట్ అభ్యర్థి జేమ్స్ టలారికో సెనేటర్‌గా గెలిచి సరికొత్త రికార్డు సృష్టించారు. రిపబ్లికన్ పార్టీ తరపున పోటీ చేసిన కెన్ ప్యాక్స్‌టన్ ఓటమి పాలయ్యారు. జార్జియా నుంచి మరోసారి జాన్ ఓసాఫ్ విజయం సాధించారు. 2028 అధ్యక్ష ఎన్నికల్లో జాన్ ఒసాఫ్ డెమొక్రటిక్ పార్టీ తరఫున బరిలోకి దిగుతారని అంచనా. నార్త్ కారొలీనాలో రాయ్ కూపర్ రిపబ్లికన్ అభ్యర్థి మైకేల్ వాట్లేపై విజయం సాధించారు. కాన్సస్‌లో ఆడమ్ హామిల్టన్ 94 తరువాత ఈ స్థానం నుంచి గెలుపొందిన డెమోక్రాట్‌గా చరిత్ర సృష్టించారు. ఓహాయోలోనూ డెమోక్రాట్ల అభ్యర్థి షెర్రాడ్ బ్రౌన్ రిపబ్లికన్ల అభ్యర్థి జాన్ హస్టెడ్‌పై విజయం సాధించగా... మిషిగన్ నుంచి అమెరికా చరిత్రలోనే మొట్టమొదటి ముస్లిం సెనేటర్‌గా డాక్టర్ అబ్దుల్ ఎల్ సయ్యద్ ఘన విజయం సాధించారు. డాక్టర్ సయ్యద్ భార్య కర్ణాటకకు చెందిన భారతీయ సంతతి మహిళ, సైకియాట్రిస్ట్ డాక్టర్ సారా జుకాకూ కావడం గమనార్హం. అయోవాలో రిపబ్లికన్ ప్రతినిధి యాష్లే హిన్సన్‌పై డెమొక్రాట్ అభ్యర్థి జోష్ తురెక్ విజయం సాధించారు. న్యూ హాంప్షైర్‌లో రిపబ్లికన్ మాజీ సెనేటర్ జాన్ సునును ఓడించి, డెమొక్రాట్ అభ్యర్థి క్రిస్ పప్పాస్ సెనేట్ స్థానాన్ని దక్కించుకున్నారు. సౌత్ కరోలినా డెమొక్రాట్ అభ్యర్థి అన్నీ ఆండ్రూస్ రిపబ్లికన్ అభ్యర్థి డార్లిన్ గ్రాహంపై సంచలన విజయం సాధించారు. పెన్సిల్వేనియా, న్యూజెర్సీలలో టామ్ కీన్, రియాన్ మెకెంజీ, స్కాట్ పెర్రీ, రాబ్ బ్రెస్నాహన్ వంటి కీలక రిపబ్లికన్ ప్రతినిధులు ఓటమిపాలయ్యారు.

కారణాలు బోలెడు..

మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్ వ్యతిరేక పవనాలు వీయడం వెనుక కారణాలు బోలెడు. ఇరాన్‌తో యుద్ధం అనవసరమన్నది మెజార్టీ అమెరికన్ల అభిప్రాయం. నింగినంటిన డీజిల్ ధరలు, నిత్యావసర వ్యయం భారం కావడంతో పాటు ట్రంప్ అబద్ధాలు, ప్రచారాలపై అమెరికన్లు తీవ్ర అసహనంతో ఉన్నారు. అసోసియేటెడ్ ప్రెస్ సర్వే ప్రకారం ట్రంప్ పనితీరుపై దాదాపు 60 శాతం మంది ఓటర్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. అధ్యక్షుడి ఆకతాయి నిర్ణయాలకు చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ బలంగా ఉండాలని 70 శాతం ఓటర్లు కోరుకున్నారు. మధ్యంతర ఎన్నికల తీర్పుతో అమెరికాలో ట్రంప్ శకం ముగిసినట్లేనని రిపబ్లికన్ పార్టీ నేత క్రిస్ క్రిస్టీ సైతం వ్యాఖ్యానించరంటే ట్రంప్‌పై ఉన్న వ్యతిరేకత స్థాయి ఏమిటన్నది అర్థం చేసుకోవచ్చు. మధ్యంతర ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలపై అధ్యక్షుడు ట్రంప్ తనదైన శైలిలో స్పందించారు. బ్యాలెట్‌పై నా పేరు లేదు కాబట్టి ఈ ఓటమి తనది కాదని బాధ్యతను ఇతరులపైకి నెట్టేసే ప్రయత్నం చేశారు. అదే సమయంలో నేను బరిలో ఉంటే ల్యాండ్‌స్లైడ్ విక్టరీ సాధించి ఉండేవాళ్లమని కూడా ఆయన వ్యాఖ్యానించారు. న్యూయార్క్ టైమ్స్, సీబీఎస్ ఛానళ్లతో మాట్లాడుతూ డెమొక్రాట్లను అభినందించారు. దేశ ప్రయోజనాల కోసం వారితో కలిసి పని చేసేందుకు సిద్ధమేనని స్పష్టం చేశారు. అనంతరం.. ‘ట్రూత్ సోషల్’ లో స్పందిస్తూ... ‘ఈ ఎన్నికల బ్యాలె ట్ పేపర్‌పై నేను లేను! ఒకవేళ నేను బరిలో ఉండి ఉంటే భారీ విజయం సాధించి ఉండేవాళ్లం!‘ అని వ్యాఖ్యానించారు. అదే సమయంలో తన ‘వీటో’అస్త్రంతో చట్టసభల నిర్ణయాలను తోసిపుచ్చుతానని హెచ్చరిస్తూ, ‘వీటో’అని రాసి ఉన్న ఎర్రటి టోపీతో ఉన్న తన ఫోటోను పోస్ట్ చేశారు. డెమొక్రాట్లు కూడా తనతో కలిసి పనిచేయాలనే అనుకుంటున్నారని చెప్పిన ట్రంప్.. “లేదంటే అన్నింటినీ వీటో చేసేస్తా. వాళ్లు (డెమొక్రాట్లు) కూడా ఇది కోరుకోవడం లేదు అనుకుంటా”అని వ్యాఖ్యానించారు.

ఇప్పుడు ఏమి జరగనుంది?

ఒక్కమాటలో చెప్పాలంటే ట్రంప్ మాటలు ఇక చెల్లవు. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్, సెనేట్ రెండింటిలో డెమొక్రాట్ల ఆధిక్యం ఉండటం వల్ల ట్రంప్ ప్రతిపాదించే కొత్త బిల్లులు, పన్ను మార్పులు లేదా సంస్కరణలు ఆమోదం పొందే అవకాశాలు తగ్గిపోతాయి. బడ్జెట్‌తోపాటు, బిల్లులు ఆమోదించే అధికారం కూడా డెమొక్రాట్ల చేతుల్లోకి వెళ్లిపోత ుంది కాబట్టి అధ్యక్షుడిగా ట్రంప్ సొంత నిర్ణయాలతో ఖర్చు చేయలేరు. అంతేకాదు.. జడ్జిలు, కేబినెట్ మంత్రులు, రాయబారుల నియామకాలకు కూడా సెనేట్ ఆమోదం తప్పనిసరి. ఫలితంగా ట్రంప్ మద్దతుదారులకు గడ్డుకాలం. అ యితే... ఇందులో ఇంకో కోణం కూడా ఉంది. డెమొక్రాట్లు ఆ మోదించే బిల్లులను అధ్యక్ష హోదాలో ట్రంప్ తిరస్కరించే (వీటో) అధికా రం ఉంటుంది. వీటోనూ కూడా కాదని బిల్లు ఆమోదం పొందాలంటే హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్, సెనేట్ రెండింటిలో మూడింట రెండు వంతుల మెజార్టీ అవసరమవుతుంది. అమెరికన్ ఓటర్లు నిత్యావసరాల ధరల పెరుగుదలను ఏమాత్రం సహించరు. ఈ విషయమే మధ్యంతర ఎన్నికల సమయంలోనూ స్పష్టంగా వ్యక్తమైంది. ద్రవ్యోల్బణం కారణంగా తాము బాగా ఇబ్బంది పడుతున్నామని దాదాపు 79 శాతం మంది ఓటర్లు స్పష్టం చేశారు. సెపట?టంబరులో ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో 3.7 శాతానికి చేరుకుంది. పెట్రోలు ధరలు మునుపెన్నడూ లేనంతగా గ్యాలన్‌కు 6.52 డాలర్లకు చేరుకోవడం... ఇందుకు ట్రంప్ విధానాలే కారణమని 60 శాతం మంది ఓటర్లు విశ్వసించడం మరో కారణం. ఇజ్రాయెల్‌తో కలిసి అమెరికా ఇరాన్‌పై దాడులకు దిగడం ఓటర్లకు ఏమాత్రం రుచించలేదు. యుద్ధాలకు దూరంగా ఉంటానని, అమెరికా ఫస్ట్ అని హామీలిచ్చి అందుకు విరుద్ధంగా వ్యవహరించడంతో చాలామంది మద్దతుదారులు ట్రంప్‌కు దూరమయ్యారు. ఇరాన్‌తో యుద్ధం సరైన నిర్ణయం కాదని సుమారు 63 శాతం మంది ఓటర్లు స్పష్టం చేయడం గమనార్హం. ఈ ఎన్నికల్లో డెమొక్రాట్లు ఆరోగ్యం, అవినీతి, కుటుంబాల ఆర్థిక సమస్యలవంటి అంశాలపై ఒక పద్ధతి ప్రకారం స్పష్టమైన ప్రచారం చేశారు. ఫలితంగా టెక్సస్, కాన్సస్, సౌత్ కరోలినా, జార్జియా వంటి రాష్ట్రాల్లో రిపబ్లికన్ల ఆధిపత్యాన్ని సమర్థంగా ఎదుర్కొగలిగారు. విజయం సాధించారు. ఈ ఎన్నికలను అధ్యక్షుడిగా తన రెఫరెండంగా పరిగణించాలన్న ట్రంప్ వ్యాఖ్యలు ఓటర్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. ఆర్థిక సమస్యల గురించి ట్రంప్‌కు ఏమాత్రం పట్టనట్టుగా ఉందని భావించారు. ప్రచారం సమయంలోనూ ట్రంప్ తన బాధలే చెప్పుకుంటున్నట్టుగా ఓటర్లు భావించారు.

మోదీ దేశద్రోహి.. ఐదు నిమిషాల్లో నిరూపిస్తా

(మొదటి పేజీ తరువాయి)

విసిరారు. కేవలం ఐదు నిమిషాల్లోనే ప్రధానమంత్రి ఒక దేశద్రోహి అని నిరూపించగలనని తేల్చిచెప్పారు. ఈ మేరకు బుధవారం ‘ఎక్స్’లో పోస్టుచేశారు. “మోదీజీ.. అదానీకి చెందిన ఎన్డీటీవీ వేదికపైనే మనం చర్చిద్దాం రండి. వేదిక మీదే, తీర్పు ఇచ్చేవారు కూడా మీవాళ్లే. అదానీ అయినా సరే, మోహన్ భాగవత్ అయినా సరే. నరేంద్ర మోదీ ఒక దేశద్రోహి అని కేవలం 5 నిమిషాల్లోనే నిరూపిస్తా” అని రాహుల్ స్పష్టంచేశారు. మోదీకి రాహుల్ సవాలు విసిరిన నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఓట్ల దొంగతనంపై దేశం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానమిచ్చేందుకు ప్రధానమంత్రి స్వయంగా ముందుకు రావాలని అన్నారు. మోదీ ఇప్పటిదాకా ఒక్కసారి కూడా బహిరంగంగా విలేకరుల సమావేశం నిర్వహించలేదని తప్పుపట్టారు. మోదీ ఇకనైనా ముందుకు రావాలని, ప్రశ్నలను ఎదుర్కోవాలని ఖర్గే చెప్పారు. ఓట్ల దొంగతనానికి ఎందుకు పాల్పడ్డారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా, రాహుల్ గాంధీ చేసిన పోస్టుపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్రంగా స్పందించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తున్న రాహుల్ గాంధీ బాధ్యతగా మాట్లాడడం నేర్చుకోవాలని హితవు పలికారు. చర్చ కోసం వేదికను ఎంచుకోవాలని ప్రధానమంత్రిని రాహుల్ కోరుతున్నారని, అయితే అలాంటి చర్చకు పార్లమెంట్ అందుబాటులో ఉందని గుర్తుచేశారు. సోషల్ మీడియాలో సవాళ్లు విసురుతున్నప్పుడు చూపిస్తున్న ఉత్సాహాన్ని పార్లమెంట్‌లో చర్చ విషయంలో ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్షాల ఆరోపణలపై ప్రభుత్వం స్పందిస్తున్నప్పుడు రాహుల్ గాంధీ, ఆయన పార్టీ సహచరులు పార్లమెంట్ నుండి వాకౌట్ చేసిన సందర్భాలు చాలా ఉన్నాయని తెలిపారు.

ఓయూ ఉద్యోగుల సమస్యలపై పోరాటం

● రామచందర్‌రావు



ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా విశ్వవిద్యాలయం బోధనేతర ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం మహా ర్యాలీ నిర్వహించారు. 2 వేల మందికి పైగా ఉద్యోగులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, దక్షిణ జనతా పార్టీ అధ్యక్షుడు ఆచార్య గాలి వినోద్‌కుమార్, తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ ప్రధాన కార్యదర్శి కాంత ప్రేమ్‌కుమార్ పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం పరిపాలనా భవనం ముందు నిర్వహించిన ధర్నాలో ఎన్.రామచందర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే వర్సిటీలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించానని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాడుతామన్నారు. ఉపకులపతి ఆచార్య కుమార్ వ్యవహార శైలిపై ఈ సందర్భంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మల్లన్న మాట్లాడుతూ.. ఉద్యోగుల 10 డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. వినోద్‌కుమార్ మాట్లాడుతూ 15 రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే ఓయూ పరిపాలన భవనం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని తెలిపారు. ఈ నెల 10న మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

నగరం.. దాహం.. దాహం

(మొదటి పేజీ తరువాయి)

నష్టం కలగకుండా ప్రతిరోజూ ఆన్‌లైన్ తరహాలో క్లాసులు నిర్వహించాలని నిర్ణయించారు. మరోవైపు, ప్రైవేట్ హాస్టళ్లు కూడా ఇదే నీటి సమస్యతో సతమతమవుతున్నాయి. ట్యాంకర్ల సరఫరా లేక రోజువారీ నీటి అవసరాల కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. మరోవైపు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు నుంచి నీటి సరఫరా సమయాన్ని తగ్గిస్తున్నట్లు సమాచారం అందడంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం (రాఖ) అప్రమత్తమైంది. నీటి సమస్య ఉన్న కొన్ని హాస్టళ్ల విద్యార్థులను, సమస్య లేని ఇతర హాస్టళ్లకు మార్చామని, విశ్వవిద్యాలయంలో తగినంత గ్రీనరీ, బోరుబావులు ఉండటంతో ఇక్కడ పెద్దగా నీటి సంక్షోభం తలెత్తకపోవచ్చని ఓయూ వర్గాలు స్పష్టం చేశాయి.

రేవంత్ రెడ్డి ‘ఈఎంఐ ముఖ్యమంత్రి’

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లిపోయారు. రాష్ట్రానికి ఒక్క మెట్రో ప్రాజెక్టు అయినా ఇచ్చారా? ఒక్క జాతీయ ప్రాజెక్టు లేదా విద్యాసంస్థను మంజూరు చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణకు కేంద్రం నుంచి ఏం సాధించారో బీజేపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ‘ఈఎంఐ ముఖ్యమంత్రి’. వారానికి రెండుసార్లు ఢిల్లీకి వెళ్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే ఢిల్లీ పర్యటనలు, రాజకీయ ప్రయోజనాలపైనే ఆయనకు ఆసక్తి ఉంది. అమిత్ షా కంటే వయసులో చిన్నవాడైన రాంచందర్ రావు ఆయన కాళ్లకు నమస్కరించడం ఏంటి?. రాజకీయాల్లో అంతగా దిగజారి వ్యవహరించాల్సిన అవసరం ఏం వచ్చింది. మరోవైపు, భూ దందాలు, కమీషన్ల కోసమే ఎమ్మెల్యే గాంధీ రేవంత్ రెడ్డి పంచన చేరారు’ అని ఆరోపించారు.

కేంద్రం, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

సవాల్ చేస్తూ పిటిషనర్ కోర్టును ఆశ్రయించారు.ఎన్నికల సంఘం ఎలాంటి అనవసర జోక్యాలు లేకుండా స్వతంత్రంగా పనిచేయడానికి రక్షణ ఎంతైనా అవసరమని, అయితే దానిని అడ్డంపెట్టుకుని వారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా బ్లాంకెట్ బార్ విధించడం సరికాదని పిటిషనర్ వాదించారు.ఇతర రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తులకు వర్తించే విధంగా సదుద్దేశం అనే ప్రాథమిక పరిమితి కూడా లేకుండా ఇలా షరతులు లేని జీవితకాల రక్షణ కల్పించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు.ఈ పిటిషన్ కేవలం చట్టపరమైన నిబంధనలకే పరిమితం కాలేదు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో వెలుగుచూసిన కొన్ని అంశాలను కూడా పిటిషన్‌లో ప్రస్తావించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఉపయోగించిన సాఫ్ట్‌వేర్ భద్రత, సమగ్రతపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలపై మీడియాలో వచ్చిన కథనాలను పిటిషన్‌లో ఉదహరించారు.అంతేకాకుండా, ప్రస్తుత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కేరళ ప్రభుత్వ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శిగా పనిచేసిన కాలం నాటి కొన్ని ఆరోపణలు, ఆయన నిర్వహణ శైలిపై కూడా తీవ్ర ప్రశ్నలు తలెత్తినట్లు పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, అధికారులు సదుద్దేశంతో చేయని పనులకు కూడా ఇలా రక్షణ కల్పించడం సమంజసమేనా అని ప్రశ్నిస్తూ.. 2023 చట్టంలోని సెక్షన్ 16ను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు.ప్రస్తుతం సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి, ఈసీఐకి నోటీసులు జారీ చేయడంతో ఈ అంశం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. తదుపరి విచారణలో కేంద్రం, ఎన్నికల సంఘం ఎలాంటి సమాధానం ఇస్తాయన్నది సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

కరువు.. ఉపశమనం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోనున్నట్టు తెలిసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం కరువు పరిస్థితులపై అధ్యయనం జరిపి తీసుకోవాల్సిన ఉపశమన చర్యలను సిఫారసు చేస్తూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. మరోవైపు అఖిలపక్ష పార్టీల నేతలతో సైతం ఈ అంశంపై సమావేశం నిర్వహించి సలహాలు, అభిప్రాయాలను సేకరించింది. వీటిపై మంత్రివర్గ భేటీలో విస్తృతంగా చర్చించనున్నారు. అలాగే గత మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు సీఎం నేతృత్వంలో అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిసి జాతీయ విపత్తుల సహాయ నిధి నుంచి రాష్ట్రానికి కరువు సహాయం చేయాలని విజ్ఞప్తి చేయాల్సి ఉంది. దీనికి సంబంధించి అఖిల పక్ష పార్టీల ముఖ్య నేతలకు ఆహ్వానం పంపడంతో పాటు ఢిల్లీ పర్యటనకు సంబంధించిన కీలకాంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. అందుకు సంబంధించిన తేదీని భేటీలో ఖరారు చేసే అవకాశం ఉందని సమాచారం. రాష్ట్రంలో 365 కరువు మండలాలున్నట్టు గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. అక్టోబర్ నెలలో సైతం తీవ్ర వర్షాభావం నెలకొని ఉండడంతో కరువు తీవ్రత మరింత పెరిగింది. ఈ మేరకు కరువు మండలాల సంఖ్యను పెంచడం, కరువు సూచికలను నవీకరించే అంశంపై సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. తాగునీటి సమస్య తీవ్రం కానున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ అంశాలను పరిశీలించడంపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వ హయాంలో కొత్త మునిసిపాలిటీల ఏర్పాటు, కార్పొరేషన్లలో విలీనం తదితరాలు జరిగినప్పటికీ.. ఉన్న సిబ్బందిని మాత్రమే సర్దుబాటు చేశారు తప్ప కొత్త నియమాకాలు చేపట్టలేదు. ఈ నేపథ్యంలో గురువారం నాటి కేబినెట్ భేటీలో దాదాపు 800 పైగా కొత్త పోస్టులకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేయనున్నట్లు తెలిసింది. అలాగే ప్రస్తుతం కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్లు వేర్వేరుగా ఉన్నందున, రాష్ట్రంలోనూ రెండు కమిషన్లను వేర్వేరుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది, ఈ మేరకు ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రివర్గం ఆమోదం తెలపనున్నట్లు తెలిసింది. పలు విద్యా సంస్థలు, పరిశ్రమలకు భూముల కేటాయింపుపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుతో ప్రభుత్వానికి దఖలు పడిన 550 ఎకరాల భూమి వినియోగం, తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 ఏర్పాట్లు, ఏ రకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలి? గతంలో సమ్మిట్ నిర్వహించినప్పుడు వచ్?చన ప్రతిపాదనలు, వాటిలో ఏ మేరకు సాకారం అయ్యాయి, ఎంతమంది సుముఖత వ్యక్తం చేస్తూ పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు చేసుకున్నారు..? ఏ మేరకు వారికి స్థలాలు కేటాయించారన్న అంశాలపై మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనధికార కేబినెట్ భేటీలో సమీక్షించనున్నట్లు తెలిసింది. కేబినెట్ భేటీకి ముందు 3 గంటల సమయంలో ఈ సమావేశం జరగనుంది.



మురసు తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) నవంబర్ 04

మురసు తుఫాన్ గాలి వలన పడిపోయిన. వరి. మిర్చి తోట. తడిసిపోయిన పత్తి. మొక్కజొన్నల. రైతులు ఆరుగాలం కష్టపడి చేతికొచ్చిన పంట తుఫాను వలన కండ్ల మందు ఆగంఐ పోయిందనే. ఆవేదనలో రైతులు ఉన్నారని. ప్రభుత్వం తక్షణమే. వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి ఆర్థికంగా రైతులను ఆదుకోవాలని. మొక్కజొన్న. పత్తి.వరి. పంటకు ఒక ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున. మిర్చి తోటకు 80 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని. సి పి ఐ ఎంల్ మాస్ లైన్ టేకులపల్లి మండల నాయకులు ధర్మపురి వీరబ్రహ్మ చారీ జరుపుల సుందర్ బి పంతులు డిమాండ్ చేసారు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే వ్యవసాయ అధికారులతో మాట్లాడి తుఫాను వలన నష్టపోయిన రైతులనుఆదుకునేలాచూడాలని.లేనియెడల రైతులతో ఆందోళన చేయాల్సిన పరిస్థితి వస్తుందని. వారు డిమాండ్ చేశారు.ల



కె ఓసీలో ఏఐటీయూసీ ధర్నా

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) నవంబర్ 04

ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆధ్వర్యంలో ఆర్ఎల్సీ వద్ద జరిగిన ఒప్పందాలు అమలు చేయాలని కార్మికులు కెఓసి పిఓ కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహించారు సమస్యలతొ కూడిన వినతిపత్రం ను మేనేజర్ పేరాల శ్రీనివాస్ కి అందజేశారు. ఈకార్యక్రమానికి బ్రాంచి సహయ కార్యదర్శి కాంగర వేంకటేశ్వర్లు హాజరయ్యారు వారు మాట్లాడుతూ ఆర్ఎల్సీ వద్ద యాజమాన్యంతో కుదిరిన ఒప్పందాలను అమలు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని తక్షణమే నివారించాలని, కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రతకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్.వారుచేశారు. ఆర్ఎల్సీ వద్ద కుదిరిన 24 అగ్రిమెంట్లను వెంటనే అమలు చేసి, వాటికి సంబంధించిన సర్కులర్లను విడుదలచేయాలి. డిపెండెంట్లకు తక్షణమేఅపాయింట్‌మెంట్ ఆర్డర్లు జారీ చేయాలి.గనులకు అవసరమైన మెటీరియల్‌ను ఎలాంటి జాప్యం లేకుండా సరఫరా చేయాలి.సింగరేణికి రావాల్సిన ?60 వేల కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలి.సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యాన్ని తగ్గించి, సంస్థ స్వతంత్రంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, సామల శ్రీనివాస్, షెక్ సర్వర్, విష్ణు వర్ధన్, కరుణ శంకర్, బండి సీతారాములు, శ్యామ్సుందర్, కనకరాజు, కమల్, సాంబశివరావు, వెంకటనర్సయ్య, హరిలాల్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా చింతోజు భాస్కర్

కలెక్టర్ గరిమ అగ్రవాల్ చేతుల మీదుగా ఘన సన్మానం.

(బుగ్గ కృష్ణమూర్తి ప్రజాతీర్పు సిరిసిల్ల) నవంబర్ 4

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులైన చింతోజు భాస్కర్‌ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బిగీతే బుధవారంఘనంగా సన్మానించారు. కమిటీ సమావేశం సందర్భంగా చింతోజు భాస్కర్‌కు కలెక్టర్ శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేయడంతో పాటు, వారిపై జరిగే వివక్ష, దాడుల నివారణకు కమిటీ ద్వారా చొరవ తీసుకోవాల్సిన బాధ్యత సభ్యులపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కమిటీ సభ్యుడిగా నియమితులైన చింతోజు భాస్కర్‌కు పలువురు అభినందనలు తెలుపుతూ, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.



ఆదివాసుల దండారి దర్బార్ ఉత్సవాలు


(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) నవంబర్ 4

మంచిర్యాల బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలం లోని దేవాపూర్ సల్పలవాగు ప్రాంతంలో నిర్వహించిన ఆదివాసీల సంప్రదాయబద్ధమైన దండారి దర్బార్ ఉత్సవాలకు ముఖ్యఅతిథి గా హాజరైన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కాసిపేట మండల అధ్యక్షులు రమణారెడ్డి, దేవాపూర్ సిమెంట్ కంపెనీ యూనియన్ అధ్యక్షుడు సత్యపాల్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో హాలోవీన్ వేడుకల వేళ రక్తపాతం

- డల్లాస్‌లో నలుగురి మృతి
- దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కాల్పులు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్)



అమెరికాలో హాలోవీన్ వేడుకల సందర్భంగా చోటుచేసుకున్న వరుస కాల్పుల ఘటనలు దేశవ్యాప్తంగా కలకలం సృష్టించాయి. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు జరిగిన పలు హింసాత్మక ఘటనల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోగా, డజన్ల కొద్దీ ప్రజలు గాయపడ్డారు. వినోద కేంద్రాలు, రాత్రి వేళల్లో సందడిగా ఉండే ప్రాంతాలు, ఫుట్‌బాల్ మ్యాచ్ పరిసరాలు, దుకాణాల వద్ద కాల్పులు జరగడం ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించింది.

ఈ ఘటనల్లో టెక్సాస్‌లోని డల్లాస్ నగరం అత్యంత తీవ్రంగా ప్రభావితమైంది. డల్లాస్‌లోని డీప్ ఎల్లమ్ వినోద ప్రాంతంలో సుమారు 75 నిమిషాల వ్యవధిలో జరిగిన మూడు వేర్వేరు కాల్పుల ఘటనల్లో నలుగురు మరణించగా, మరో 15 మంది గాయపడ్డారు. ఇతర ప్రాంతాల్లో జరిగిన ఘటనలతో కలిపి మృతుల సంఖ్య మరింత పెరిగింది. టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ నగరంలో బార్లు, రెస్టారెంట్లు, సంగీత వినోద కేంద్రాలకు ప్రసిద్ధి చెందిన డీప్ ఎల్లమ్ ప్రాంతం హాలోవీన్ వేడుకలతో సందడిగా ఉంది. అక్టోబర్ 31 అర్ధరాత్రి దాటిన తర్వాత అక్కడ వరుసగా మూడు చోట్ల కాల్పులు జరిగాయి. ఈ మూడు ఘటనల్లో నలుగురు మరణించగా, సుమారు 15 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. కొన్ని ఘటనల్లో అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఫెయిర్‌ఫీల్డ్, సోలానో టౌన్ సెంటర్‌లోని స్పిరిట్ హాలోవీన్ దుకాణంలో జరిగిన కాల్పుల్లో 31 ఏళ్ల గర్భిణి మహిళ మరణించారు. మరో ఆరుగురు గాయపడ్డారు. మాడిసన్ హైట్స్, మిషిగన్ హాలోవీన్ వస్తువుల విక్రయ దుకాణంలో అక్టోబర్ 30న జరిగిన కాల్పుల్లో 21 ఏళ్ల యువకుడు మరణించాడు. ఈ ఘటనలో మరో వ్యక్తికి గాయాలయ్యాయి. జాక్సన్, మిసిసిపీలో నిర్వహించిన ఒక నైట్‌క్లబ్ పార్టీ సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున జరిగిన కాల్పుల్లో 18, 20 ఏళ్ల వయసున్న ఇద్దరు యువకులు మరణించారు. మరో ఆరుగురు గాయపడ్డారు. బర్మింగ్‌హామ్, అలబామా లీజియన్ ఫీల్డ్ సమీపంలో మ్యూజిక్ సిటీ క్లాసిక్ ఫుట్‌బాల్ పోటీ అనంతరం జరిగిన కాల్పుల్లో ఒకరు మరణించగా, ఎనిమిది మంది గాయపడ్డారు. ఇల్లినాయిస్ వెస్లియన్ యూనివర్సిటీ సమీపంలో జరిగిన కాల్పుల్లో 19 ఏళ్ల యువతి మరణించింది. మరో యువతి పరిస్థితి విషమంగా ఉండగా, ఆరుగురికి ఇతర గాయాలయ్యాయి.న్యువార్క్, డెలావేర్ యూనివర్సిటీ ఆఫ్ డెలావేర్ సమీపంలో జరిగిన కాల్పుల్లో ఆరుగురు గాయపడ్డారు. ఫాయెట్‌విల్, ఆర్కాన్సాస్ లో ఒక వాగ్వాదం అనంతరం జరిగిన కాల్పుల్లో ఆరుగురిని ఆసుపత్రులకు తరలించారు. కాలిఫోర్నియా మాస్ ల్యాండింగ్ సముద్రతీర ప్రాంతంలోని స్టేట్ బీచ్ వద్ద కాల్పుల సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. రెండు మృతదేహాలను గుర్తించారు. మరో ఇద్దరు గాయాలతో ఆసుపత్రులకు వెళ్లినట్లు అధికారులు తెలిపారు.

వాగ్వాదాలు, వ్యక్తిగత కక్షలు, తుపాకుల సులభ లభ్యత,

రాత్రి వేళల్లో భారీ జనసమ్మర్థం: మద్యం వినియోగం, రాత్రి వేళల వేడుకలు, గుంపుల్లో తలెత్తే వివాదాలు వంటి అంశాలు ప్రమాదాలను పెంచే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇవి సాధారణ ప్రమాద కారణాలుగా పోలీలు భావిస్తున్నారు. ఘటనలపై పోలీసులు విచారణ చేస్తున్నారు.



డీఈఓగా అదనపు బాధ్యతలు స్వీకరించిన వై. తిరుపతిరావుకు టీఎన్జీవోల శుభాకాంక్షలు

- శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసిన టీఎన్జీవోల జిల్లా నాయకులు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) నవంబర్ 04

కరీంనగర్ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న వై. తిరుపతిరావుకు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)గా పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) అప్పగించిన సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీవోలు) కరీంనగర్ జిల్లా శాఖ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు ఆధ్వర్యంలో నాయకులు తిరుపతిరావును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. టీఎన్జీవోల డైరీని బహూకరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం, పరస్పర సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఈ సందర్భంగా నాయకులు తిరుపతిరావును కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మిందర్ సింగ్, రాగి శ్రీనివాస్, రాజేష్ భరద్వాజ్, లవకుమార్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, శంకర్ తదితర ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. డీఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన వై. తిరుపతిరావుకు టీఎన్జీవోల కరీంనగర్ జిల్లా శాఖ తరఫున నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

కర్ణాటకలో ఆర్టీసీ చార్జీల బాదుడు

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్ చార్జీలను పెంచింది. బెంగళూరు సిటీ బస్ సర్వీసులు (బీఎంటీసీ) సహా రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ సంస్థల పెరిగిన బస్ చార్జీలు గురువారం నుంచి అమలులోకి వస్తాయని రవాణా శాఖ మంత్రి బైరతి సురేశ్ బుధవారం తెలిపారు. బీఎంటీసీ కనీస టికెట్ ధరను రూ. 6 నుంచి 10కి, గరిష్ఠ ధరను 35 నుంచి 45కి పెంచారు. బీఎంటీసీ వజ్ర సర్వీసుల కనీస చార్జీ 15 నుంచి 20, గరిష్ఠ చార్జీ 75 నుంచి 90కి పెంచారు. మంత్రి మొదట బస్‌చార్జీల పెంపు దశలవారీగా పెంపు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఎంత శాతం పెంచినదీ కూడా చెప్పలేదు. అయితే ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే కేఎస్ఆర్టీసీ, ఎన్‌డబ్ల్యూకేఆర్టీసీ, కేకేఆర్టీసీ సర్వీసుల చార్జీ 23 శాతం వరకు, బీఎంటీసీ సర్వీసులు 33-35 శాతం వరకు పెరుగుదల ఉంటుందని మాత్రమే చెప్పారు. ఈ పెరుగుదల పెద్ద ఎక్కువేమీ కాదని ఆయన సమర్థించుకున్నారు.



రీ సర్వే పనులను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) నవంబర్ 4.

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి మరియు తొంబారావుపేట్ గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న రీ సర్వే పనుల పురోగతిని, సర్వే నిర్వహిస్తున్న విధానాన్ని, భూ రికార్డుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే ప్రక్రియను చేపట్టాలని, భూముల హద్దులు, విస్తీర్ణం తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. సర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రీ సర్వే ద్వారా భూ రికార్డుల్లో ఖచ్చితత్వం ఉండేలా చూడాలని, నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, మేడిపల్లి మండల తహసీల్దార్ , సంబంధిత అధికారులు మరియు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో 9 ఏండ్ల బాలిక మృతి

ఢిల్లీలో 9 ఏండ్ల బాలిక తరగతి గదిలోనే కుప్పకూలి మరణించింది. తూర్పు ఢిల్లీలోని మయూర్ విహార్‌లో ఉన్న లవ్లీ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం 3వ తరగతి స్టూడెంట్లకు టీచర్ పాఠాలు చెబుతున్నారు. ఈ క్రమంలో 9 ఏండ్ల బాలిక నిలబడి టీచర్ వైపు వెళు్న్న క్రమంలో కుప్పకూలిపోయింది. వెంటనే ఆమెను స్థానిక దవాఖానకు తరలించగా గుండెపోటు వచ్చిందని.. మెరుగైన వైద్యం కోసం మరో దవాఖానకు తరలించాలని వైద్యులు సూచించారు. నిర్మాణ్ విహార్‌లో ఉన్న మరో దవాఖానకు తరలించగా అప్పటికే బాలిక మృతి చెందినట్టు డాక్టర్లు నిర్ధారించారు.

సన్నాలపై సన్నగిల్లుతున్న ఆశలు!

- ప్రైవేట్ వ్యాపారులకే అమ్మేందుకు రైతుల మొగ్గు
- బోనస్‌పై లెక్కలు.. ఆశలు అడియాసలేనా?

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 4 ప్రజా తీర్పు



సన్న ధాన్యం సాగు చేసిన రైతుల్లో ప్రస్తుతం అయోమయం నెలకొంది. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ వస్తుందన్న ఆశతో సన్న రకాలు సాగు చేసిన రైతులు ఇప్పుడు ప్రైవేట్ వ్యాపారుల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే మద్దతు ధరతో పాటు బోనస్ లభిస్తుందన్న ఆశ ఉన్నప్పటికీ, బయట మార్కెట్లో వ్యాపారులు అధిక ధరలు ఆఫర్ చేస్తుండటంతో రైతులు ఆలోచనలో పడ్డారు.

బోనస్ కంటే ప్రైవేట్ ధరలే మేలా?

ప్రభుత్వం సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించింది. అయితే ఈ బోనస్‌కు ఏడు రకాల సన్న ధాన్యాలను మాత్రమే అర్హులుగా గుర్తించడంతో రైతుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ప్రైవేట్ వ్యాపారులు ప్రభుత్వ మద్దతు ధర, బోనస్ కలిపి వచ్చే మొత్తానికి మించి ధరలు ఇస్తుండటంతో రైతులు ప్రైవేట్ అమ్మకాల వైపు మొగ్గు చూపుతున్నారు.

ఎల్ నినో భయంతో పెరిగిన డిమాండ్!

ఎల్ నినో ప్రభావంతో భవిష్యత్తులో ధాన్యం దిగుబడులు తగ్గవచ్చన్న అంచనాలు మార్కెట్లో ప్రభావం చూపుతున్నాయి. దీంతో వ్యాపారులు ముందుగానే సన్న ధాన్యం కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో క్వింటాలుకు రూ.3,300 నుంచి రూ.5,000 వరకు ధరలు పలుకుతున్నట్లు మార్కెట్ వర్గాల సమాచారం.

రైతుల ఆశలు అడియాసలేనా?

సన్న ధాన్యం సాగుకు పెట్టుబడులు, పురుగుమందుల ఖర్చులు అధికం. దిగుబడి విషయంలోనూ కొన్ని రకాలపై రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో బోనస్ వస్తుందన్న నమ్మకంతో సాగు చేసిన రైతులకు అర్హత నిబంధనలు, కొనుగోలు కేంద్రాల వద్ద ఆలస్యం ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రైవేట్ వ్యాపారులకు అమ్మితే వెంటనే నగదు చేతికి వస్తుండటంతో రైతులు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన బోనస్ సకాలంలో అందుతుందా? కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ జరుగుతుందా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే బోనస్ అమలులో పారదర్శకత, కొనుగోళ్లలో వేగం, గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఉందని రైతులు కోరుతున్నారు.

అగ్నివీర్‌ల సర్వీస్ రెండేళ్లు పెంపు

నాలుగేళ్ల నుంచి ఆరేళ్లకు పెంచే యోచన

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్)



భారత రక్షణ దళాల్లో అమలవుతున్న అగ్నిపథ్ పథకంలో కీలక మార్పులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. 2022లో ప్రారంభమైన ఈ పథకం కింద ఎంపికైన అగ్నివీర్‌ల సర్వీస్ కాలాన్ని పెంచనుంది. అగ్నివీర్‌ల ప్రస్తుత 4 ఏళ్ల సర్వీస్ కాలాన్ని మరో రెండేళ్లు పొడిగించి మొత్తం 6 సంవత్సరాలు చేయాలని యోచిస్తోంది. సర్వీస్ కాలాన్ని పొడిగించడమే కాకుండా త్రివిధ దళాల్లో కొనసాగించాల్సిన అగ్నివీర్‌ల సంఖ్యను కూడా పెంచడానికి ఉన్నత స్థాయిలో నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం అగ్నివీర్‌లుగా ఎంపికైన వారిలో నాలుగేళ్ల తర్వాత 25 శాతం మందిని మాత్రమే శాశ్వత కేడర్‌లోకి తీసుకుంటారు. అయితే త్రివిధ దళాలు ఈ పరిమితిని భారీగా పెంచాలని ప్రతిపాదించాయి. వీటికి సంబంధించిన అధికారిక నిర్ణయాన్ని ఈ నెల 21 లోపు ప్రకటించే అవకాశం ఉందని రక్షణ వర్గాలు తెలిపాయి. ఆర్మీ, వైమానిక దళాలు ఈ పరిమితిని 25 నుంచి 50 శాతానికి పెంచాలని కోరుతుండగా, నేవీలో సాంకేతిక నైపుణ్యం కలిగిన సిబ్బంది అవసరం ఎక్కువగా ఉండడంతో 70- 75 శాతం మంది అగ్నివీర్‌లను శాశ్వతంగా కొనసాగించాలని ప్రతిపాదించినట్టు తెలిసింది. నౌకాదళ అగ్నివీర్‌ల మొదటి బ్యాచ్ పదవీ కాలం నవంబరు 21న, వైమానిక దళ అగ్నివీర్‌ల మొదటి బ్యాచ్ పదవీకాలం డిసెంబరు 21తో, సైన్యం మొదటి బ్యాచ్ పదవీకాలం డిసెంబరు 31తో ముగియనుంది. కాబట్టి ఈ లోపే వీటిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. నాలుగేళ్ల కిత్రం ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లో మొదటి విడతలో 24,400మంది అగ్నివీర్‌లు చేరారు. ఈ పథకం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకూ ఈ నాలుగేళ్లలో సైన్యంలో సుమారు 2,70, లక్షలు,వాయుసేనలో 27,వేలు , నేవీలో 21 వేల మంది అగ్నివీర్‌లుగా నియమితులయ్యారు.

అధిక వడ్డీ పేరుతొ అక్రమ వసూళ్లు



కరీంనగర్ నవంబర్ 04 ప్రజాతీర్పు ప్రతినిధి

అధిక వడ్డీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఉదంతం వెలుగులోకి వచ్చింది స్థానిక కమాన్ ఏరియాలో ఉన్న నాళ్ళ అంజయ్య నాళ్ల చంద్ర శేఖర్ లు కలిసి వెల్డింగ్ కార్మికుడు మదిరె రమేష్ తనకున్న విలువైన భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుని రెండు లక్షలు అప్పుగా ఇచ్చి పది సంవత్సరాలకు మొత్తం పదహారు లక్షలు వడ్డీ పేరుతొ పన్నెండు లక్షలు అక్రమంగా వసూల్ చేసి అదనంగా మరో నాలుగు లక్షలు ఇవ్వాలని లేదంటే ని భూమి నీకు దక్కదని వేదిస్తున్నారు ఎలాంటి లైసెన్స్ లు లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తున్న వీరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు వీరిపై విచారణ జరిపితే మరికొంత మంది బాదితులు బయటకు వచ్చే అవకాశం ఉంది.

శాంతిఖని మైన్ మీద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) నవంబర్ 4



బుధవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పరిధి లోని శాంతిఖని మైన్ మీద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మంతెన రమేష్ అధ్యక్షత లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్, హాజరు కావడం జరిగింది మైన్ ల పై ఉన్న పలు సమస్యల మీద అలాగే సింగరేణిలో ఉన్న అన్ని సమస్యల మీద సుదీర్ఘంగా ప్రసంగించడం జరిగింది

వారి డిమాండ్స్


1) ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించి ఎక్కడి వారికి అక్కడే హాస్పిటల్ లో ఇన్వాలిడేషన్ చేయాలి

2)టీజీ జెన్ కో, ట్రాన్స్కో నుండి రావాల్సిన 59వేల కోట్ల రూపాయలు వెంటనే సింగరేణి కంపెనీ కి ఇవ్వాలి

3) మైన్స్ మీద మెటీరియల్ కొరటాలేకుండా సరిపడు పని ముట్లు ఇవ్వాలి

4) పార్ట్ పై ఇన్కమ్ టాక్స్ ను సర్కులర్ రిలీజ్ చేయాలని

5) సొంత ఇంటి పతకాన్ని వెంటనే సింగరేణి కార్మికులకు అందరికి ఇవ్వాలి,పై సమస్యల మీద శాంతి ఖని మైన్ మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా కి మెమో రండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, మంతెన భాస్కర్, అమ్జాత్ ఖాన్, రాజేశం,బుచయ్య, మైన్స్ కమిటీ సభ్యులు, సేఫ్టీ కమిటీ సభ్యులు, క్యాంటీన్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు కార్మికులు పాల్గొనడం జరిగింది



వయోజనులైన పౌరులు ఓటును నమోదు చేసుకోవాలి

ఆర్డిఓ ఉమా రాణి కార్యక్రమంలో పాల్గొన్న బుర్రి సాగర్ బి.ఆర్.పి

నర్సంపేట నవంబర్ 4 ప్రజా తీర్పు ప్రతినిధి

నర్సంపేట. ఎశ్రీఇ ఎన్నికలు రానున్నడంతో ఆర్డిఓ ఉమా రాణి . ప్రతి బుధవారం ఓట్ల నమోదు చేసుకున్న అర్హులైన పౌరులను గ్రాడ్యుయేట్ ఓట్ల నమోదును మరియు వయోజనుల ఓటు హక్కును కల్పిస్తూ అవుకతోకలు జరగకుండా ఓటర్ జాబితాలో మార్పులు ఉంటే వాటిని సరి చేస్తూ అధికారులు మరియు రాజకీయ పార్టీ ప్రతినిధులతో మీటింగ్ ఏర్పాటు చేసి పరిశీలిస్తూ రాజకీయ పార్టీల సలహాలు తీసుకుంటున్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సిపిఎం కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎ బీఎస్పీ మొదలగు ఆల్ రాజకీయ పార్టీలు పాల్గొనడం జరిగింది



రీ సర్వే పనులు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) నవంబర్ 4

జిల్లాలో కొనసాగుతున్న రీ సర్వే పనులు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో నిర్దేశించిన పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. మందమర్రి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయ పనులపై సమీక్ష నిర్వహించారు. జి.ఓ. ఎం.ఎస్. నం. 76, 59, 58 క్రింద చేపడుతున్న భూముల క్రమబద్ధీకరణ పనుల పురోగతి, ఎస్ఐఆర్ ప్రక్రియని పరిశీలించి వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ భారతి దరఖాస్తులు, మీ-సేవ ద్వారా జారీ చేయవలసిన పెండింగ్ ధ్రువపత్రాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ దరఖాస్తుదారులకు నిర్ణీత సమయంలోగా జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన మంచినీటిని అందించడమే బాలవికాస సంస్థ లక్ష్యం

బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి

సిద్దిపేట,జిల్లా,, నవంబర్ 4 ప్రజా తీర్పు



గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే బాలవికాస సంస్థ ప్రధాన లక్ష్యమని బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి అన్నారు. బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమైక్య జోనల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుమారు 1,600 వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో 55 గ్రామాలకు చెందిన వాటర్ ప్లాంట్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ ప్లాంట్ల ద్వారా స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు బాలవికాస సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో సంస్థ సేవలను మరింత విస్తృతం చేస్తూ, ప్రతి గ్రామంలో నాణ్యమైన తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ డైరెక్టర్లు రామలింగారెడ్డి, లక్ష్మీనారాయణ, సిద్దిరాములు, ఐలేని మల్లికార్జున్ రెడ్డి, బాలవికాస సంస్థ మేనేజర్ మధుసూదన్, డైరెక్టర్లు, సంస్థ అధికారులు, వివిధ గ్రామాల వాటర్ ప్లాంట్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బాలాజీ విద్యాసంస్థల్లో అగ్ని ప్రమాదలపై అవగాహన కార్యక్రమం

నర్సంపేట రూరల్, నవంబర్ 04, ప్రజాతీర్పు ప్రతినిధి:

బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ పాఠశాల నర్సంపేట నందు అగ్నిమాపక సిబ్బందిచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి మరియు ట్రెజరర్ వనజ హాజరయ్యారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజులలో ప్రతి ఒక్కరికి అగ్ని ప్రమాదళ గురించి అవగాహన ఉండడం ఎంతో అవసరం అని అన్నారు. అందరూ అగ్ని ప్రమాదాలు జరగకుండా దీపావళి పండుగను పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ఫైర్ సేఫ్టీ డిపార్ట్మెంట్ ఎస్సై మోహన్ రావు వారి సిబ్బందితో ఫైర్ ఇంజిన్ ని స్కూల్ కి తీస్కొని వచ్చి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వాటినుండి రక్షించుకోవడం వంటి విషయాలను డిమాంస్ట్రేషన్ చేసి చూపించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఫైర్ సేఫ్టీ చిత్రపటాలను తీసుకొని వచ్చి ప్రదర్శించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



కోరుట్లలో సంస్కృత పాఠశాలను పునరుద్ధరించాలి: న్యాయవాద పరిషత్ డిమాండ్

కోరుట్ల, నవంబర్ 4 ప్రజాతీర్పు

కోరుట్ల పట్టణంలో గతంలో కొనసాగిన సంస్కృత పాఠశాలను తక్షణమే పునరుద్ధరించాలని అఖిల భారతీయ న్యాయవాద పరిషత్ కోరుట్ల శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు పరిషత్ ప్రతినిధులు స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పరిషత్ ప్రతినిధులు మాట్లాడుతూ, పట్టణంలోని చారిత్రక శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ ప్రాంగణంలో 1954 నుండి 1984 వరకు హాస్టల్ వసతితో సంస్కృత పాఠశాల విజయవంతంగా నడిచిందని గుర్తుచేశారు.ఆ తర్వాత కాలంలో ఈ పాఠశాలను వేములవాడ సంస్కృత పాఠశాలలో విలీనం చేయడంతో స్థానిక, పరిసర ప్రాంత విద్యార్థులకు సంస్కృత విద్య దూరం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాచీన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువైన జ్ఞాన సంపదకు మూలమైన సంస్కృత భాషను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు పేర్కొన్నారు.కోరుట్లలో తిరిగి సంస్కృత పాఠశాలను ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అనుకూలంగా పూర్వపు హాస్టల్ వసతిని కూడా కల్పించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ న్యాయవాద పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి

- అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

(బుగ్గ కృష్ణమూర్తి ప్రజాతీర్పు సిరిసిల్ల)

నవంబర్ 4



ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలో ఇటీవల నియామకమైన నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. ఇంచార్జి జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ట్రైబల్ వెల్ఫేర్, మత్స్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధి పనులపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగంగా పూర్తి చేసి చార్జీ షీట్ వేస్తే బాధితులకు న్యాయంతోపాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రభుత్వ శాఖల సహకారంతో జిల్లాలో అట్రాసిటీ

కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ పథకాల ప్రయోజనాలు అందిపుచ్చుకునేలా, అలాగే వారి సమస్యలను జిల్లా యంత్రాంగానికి తెలియజేసేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కింద ఇప్పటి వరకు రూ.1, 81,57,500 పరిహారం అందించామని వెల్లడించారు. ప్రతి నెలా చివరి రోజున అన్ని మండలాల్లో ఆయా శాఖల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాలు, ఉపకార వేతనం, విదేశీ విద్యా, వివిధ ప్రభుత్వ సబ్సిడీ, ఉపాధి కల్పన పథకాలలపై సభ్యులు అవగాహన కల్పించాలని సూచించారు. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఎస్పీ మహేష్ బి గితె మాట్లాడుతూ.. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సమావేశంలో డీఆర్ఓ జయశ్రీ, ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, పరిశ్రమల శాఖ జీఎం హనుమంతు, జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చింతోజుభాస్కర్, బి.నరేష్ నాయక్, బీపేట రాజు, భూక్య రమేష్, బడుగు లింగయ్య, జోగు రవీందర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తోట లహరి, వీర రమణయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాసాయిపేట్ మండలం రామంతపూర్ ఎన్ హెచ్ 44 పై ఘోర ప్రమాదం

(వంజరపు ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్) నవంబర్ 4.



మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతపురం గ్రామ శివారులో మధ్యాహ్నం సుమారు 13:00 గంటలకు, జాతీయ రహదారి 44పై వడియారం బైపాస్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. నిజామాబాద్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ట్రావెల్ బస్సు (నంబర్: యూపీ 65క్వి టీ 6498) డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ, ముందు వెళ్తున్న ఎూ శూ (నంబర్: ఎూ35ణ3515) వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఎూ శూ వాహనంపై ప్రయాణిస్తున్న దేరావత్ స్వామి (73), మాంగ్యా తండా నివాసి, అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి మనవడు లంబాడి భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీ చైతన్య కుమార్ రెడ్డి యస్ ఐ పి స్ చేగుంట పీస్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.



సాదుల ఆత్మరాములును అభినందించిన సీపీ రష్మీ పెరుమాళ్ ఐపీస్

సిద్దిపేట జిల్లా,నవంబర్ 04 ప్రజా తీర్పు

సిద్దిపేట జిల్లా ఈ సంవత్సరంలో మొత్తం 16 వివిధ కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారయ్యేలా ప్రతిభ కనబరిచిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మారాములు, పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీస్ ఘనంగా అభినందించి సత్కరించారు.ఈ 16 కేసుల్లో 13 కేసులలో నిందితులకు 20 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ కాలం జైలు శిక్ష పడేలా ప్రాసిక్యూషన్ విజయవంతంగా వాదనలు వినిపించగా, కోర్టు విచారణ సమయంలో పక్కా ఆధారాలు సమర్పించి, సమర్థవంతమైన వాదనలు వినిపించి తీవ్ర నేరాలకు పాల్పడిన నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో సాదుల ఆత్మారాములు చూపిన చొరవ, నిబద్ధతను సీపీ ప్రత్యేకంగా కొనియాడారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చడంలో ప్రాసిక్యూటర్ పాత్ర అత్యంత కీలకమైనదని, ఆత్మారాములు సేవలు పోలీస్ సిబ్బందికి మరియు ప్రాసిక్యూషన్ విభాగానికి ఆదర్శనీయమని సీపీ తెలిపారు. ఈ సందర్భంగా సాదుల ఆత్మారాములు శాలువా కప్పి, మెమంటో అందించి సీపీ రష్మీ పెరుమాళ్ ఘనంగా సత్కరించారు.



శ్రీ రామలింగేశ్వర స్వామి సహిత శివాలయం - రామాలయం. ధర్మారావుపేట గ్రామం

నర్సంపేట నవంబర్ 4 ప్రజాతీర్పు ప్రతినిధి

ఆలయ వస్తువులు, పరికరాలు, విలువైన బంగారు, వెండి ఆభరణాలు ఆలయ ధర్మకర్త నడిపెల్లి రాజేశ్వరరావు కి అప్పగింత ధర్మారావుపేట గ్రామంలోని శ్రీ శివరామ క్షేత్రం ఆలయానికి సంబంధించిన వస్తువులు, పరికరాలు, విలువైన బంగారు, వెండి ఆభరణాలను ఆలయ నిర్మాణ కర్త నడిపెల్లి రాజేశ్వరరావు కి అప్పగించడం జరిగింది. గత సంవత్సరం ఆలయ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన కమిటీ పదవీకాలం ముగియడంతో, కమిటీ అధ్యక్షులు కోదాటి వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి పాలేపాటి పెద్ద సంపత్‌రావు తమ ఆధీనంలో ఉన్న ఆలయానికి సంబంధించిన విలువైన వస్తువులన్నింటినీ రాజేశ్వరరావు కి అధికారికంగా అప్పగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివరామ క్షేత్రం టెంపుల్ డెవలప్‌మెంట్ సొసైటీ గౌరవ సభ్యులు కత్తల మాధవరావు, అడ్డూరి మోహన్‌రావు, పాల్లెపాటి చిన్న సంపత్‌రావు, నాగినేని వెంకటేశ్వర్ రావు, ఎర్రబెల్లి వసంతరావు, పోల్సాని సంపత్‌రావు, వెలమ సంఘం అధ్యక్షులు బలుగూరి విజయకర్ రావు, ఆలయ ప్రధాన అర్చకులు అన్వేష్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ సభ్యులు మాట్లాడుతూ, 08-04-2022వ తేదీన ఆలయ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన కమిటీ చైర్మన్‌గా నడిపెల్లి రాజేశ్వరరావు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఆ బాధ్యతలను స్వీకరించిన రాజేశ్వరరావు దానిని ఒక పదవిగా కాకుండా భగవంతుడు తనకు అప్పగించిన పవిత్ర కర్తవ్యంగా భావించి ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. భూమిపూజ నిర్వహణ నుంచి ప్రారంభించి, ఏడాది లోపే ఆలయంలో యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించడం వరకు ఆయన చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ఆలయ నిర్మాణం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు ఆలయ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న రాజేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా, ఆలయానికి సంబంధించిన డాక్యుమెంట్లు, రసీదు పుస్తకాలు, రికార్డులు ఇప్పటికే ఆయన ఆధీనంలో ఉన్నందున, ఆలయానికి సంబంధించిన విలువైన వస్తువులు, బంగారు, వెండి ఆభరణాలు కూడా ఆయన వద్దనే భద్రపరచాలని నిర్ణయించి తిరిగి ఆయనకు అప్పగించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ఆలయానికి సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వస్తువులు, పత్రాలు, రికార్డులకు పూర్తి బాధ్యత వహిస్తూ భద్రపరచాలని, ఆలయ కమిటీ సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ ఐకమత్యంతో ఆలయ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని గౌరవ సభ్యులు కోరారు. నడిపెల్లి రాజేశ్వర్ రావు ఆలయ నిర్మాణ కర్త ధర్మారావుపేట. ఓం నమః శివాయ!.



బదిలీపై వెళ్తున్న నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ కాటం భాస్కర్ కు సన్మానం

నర్సంపేట నవంబర్ 4 ప్రజా తీర్పు ప్రతినిధి

నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ గా గత 18 నెలలుగా విధులు నిర్వహించి పట్టణ అభివృద్ధిలో అధికారుల సమన్వయంతో తనదైన ముద్ర వేసుకుని, పట్టణ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ,అభివృద్ధి ఫలాలు పట్టణ ప్రజలకు అందేలా, నిరంతర పర్యవేక్షణ సాధకుడిలో అగ్రగామిగా నిలిచి,నేడు బదిలీపై వెళుతున్న కాటం భాస్కర్ కు ఎన్ ఎస్ యు ఐ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు కమిషనర్ ను శాలువాతో సత్కరించి, మెమెంటో బహుకరించడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, బిట్స్ కాలేజ్ ప్రెసిడెంట్ జేశ్వంత్ రెడ్డి, రాకేష్, పి ,రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వీసా విధానంలో కీలక మార్పులు



భారత వీసా విధానాన్ని మరింత సరళీకరించేందుకు కేంద్ర హోంశాఖ కీలక మార్పులు చేపట్టనుంది. ప్రస్తుతం ఉన్న 13 క్యాటగిరీలను తొమ్మిదికి, 49 ఉప క్యాటగిరీలను 23కు తగ్గించాలని నిర్ణయించింది. అలాగే వీసా దరఖాస్తు ఫారాల్లో 70 శాతం అంశాలను తొలగించనుంది. ఈ వివరాలను అధికారులు బుధవారం వెల్లడించారు. 2019 నాటి వీసా మాన్యువల్‌ను సమగ్రంగా సమీక్షించిన అనంతరం ఈ మార్పులు చేయాలని కేంద్రం యోచిస్తున్నది.

గుడిసెల్లేని తెలంగాణే ధ్యేయం..

- పేదల ఇళ్ల నిర్మాణంలో చరిత్ర సృష్టిస్తాం!
- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) నవంబర్ 4.



కాంగ్రెస్ నాయకులు సగర్వంగా కాలర్ ఎగరేసుకునేలా ఇందిరమ్మ ఇళ్లు: సొంతిల్లు ప్రతీ పేదవాడి కంటిపాప కల.. ఆ కలను నెరవేర్చి వారి ముఖాల్లో నవ్వులు చూడటమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం' అని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. గుడిసెలు లేని సంతోషకరమైన తెలంగాణను నిర్మించడమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

రాయికల్ మండలం చింతలూరు గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ దరావత్ ప్రభాకర్ -- సునీత దంపతులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారుల ఇంట పండుగ వాతావరణం నెలకొనగా, ఎమ్మెల్యే స్వయంగా రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. అనంతరం దంపతులకు నూతన వస్త్రాలు (చీర కానుక) అందజేసి, వారి భవిష్యత్తు సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు.

పేదల కన్నీళ్లు తుడిచే ఇందిరమ్మ రాజ్యం!

ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు: గుడిసెల నివాసితులకే ప్రథమ పీఠం: రేకుల షెడ్లు, పూరి గుడిసెల్లో కాపురం చేస్తూ వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతున్న నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. సాంకేతికతతో తక్కువ ఖర్చు -- నాణ్యమైన నిర్మాణాలు: షేర్‌వాల్ టెక్నాలజీ, సిమెంట్ బ్రిక్స్‌తో తక్కువ బడ్జెట్లోనే అత్యంత నాణ్యమైన ఇళ్లను నిర్మించేలా చొరవ చూపిన స్థానిక నాయకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ నాయకులు సమాజంలో ఎంతో గర్వంగా, కాలర్ ఎగరేసుకునేలా ఈ ఇళ్ల నిర్మాణాలు ఉంటాయని వ్యాఖ్యానించారు. త్వరలోనే రెండో విడత ప్రొసీడింగ్స్: ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ప్రత్యేక పర్యవేక్షణతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేస్తామని వెల్లడించారు.

సమగ్ర అభివృద్ధి -- సకల సౌకర్యాలు

సామాజిక న్యాయమే ఊపిరిగా అన్ని వర్గాల పేదలకు సమాన అవకాశాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. హౌసింగ్ కాలనీకి రక్షణ: జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలోని 4,520 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మౌలిక వసతులు కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారని, అందులో భాగంగానే ఇటీవల కోటి రూపాయలకు పైగా నిధులతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేశామన్నారు. గ్రామీణ రహదారుల పునర్నిర్మాణం: గ్రామాల్లో పాడైపోయిన రహదారులకు మరమ్మతులు చేపట్టి, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను ప్రభుత్వం నుండి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందేలా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఘనంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ ఆత్మీయ గృహప్రవేశ కార్యక్రమంలో: సర్పంచ్ వనిత రమేష్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు శేఖర్ రెడ్డి, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్, సురేందర్ నాయక్, మోహన్ ప్రసాద్, ఉపసర్పంచ్ అల్లెపు నరసయ్య, మాజీ సర్పంచులు అనుపురం శ్రీనివాస్, మోహన్ రావు, వీఎస్ఎస్ చైర్మన్ ప్రణయ్, బాపురావుతో పాటు వివిధ గ్రామాల మండల సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న అధికారులు మరియు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అవగాహన కార్యక్రమం

- విద్యార్థినులకు ఎస్ఐఆర్ ప్రాధాన్యత, లక్ష్యాలను వివరించిన యువజన ప్రతినిధులు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) నవంబర్ 04

కరీంనగర్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో రాజకీయ శాస్త్ర విభాగం, మై భారత్ సంయుక్త ఆధ్వర్యంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఉప ప్రధానాచార్యులు డాక్టర్ అఫ్సరి ఉస్మాని అధ్యక్షత వహించారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ద్వారా నియమితులైన మై భారత్ యువజన ప్రతినిధి ప్రీతి రాజ్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రాముఖ్యత, లక్ష్యాలను విద్యార్థినులకు వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుసుకొని, ఈ ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని, చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మై భారత్ జిల్లా కార్యక్రమ అధికారి జి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. విద్యార్థినులు తమ సర్వతోముఖాభివృద్ధికి, దేశ నిర్మాణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడానికి మై భారత్ వేదికపై నమోదు చేసుకోవాలని సూచించారు. క్రీడా ప్రతినిధి శ్యామ్ మాట్లాడుతూ.. శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం విద్యార్థినులు క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. రాజకీయ శాస్త్ర అధ్యాపకురాలు జబీన్ సుల్తానా కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అనంతరం అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా యువజన అధికారి గోలి తిరుపతి రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినులకు ఉపయోగకరమైన సమాచారాన్ని అందించిన ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రాజకీయ శాస్త్ర విభాగం, మై భారత్ బృందాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి అభినందించారు.

సాహిత్య ప్రక్రియల విస్తృతితోనే సామాజిక చైతన్యం

ఎస్ఆర్ఆర్ కళాశాలలో రెండు రోజుల కార్యశాల ముగింపు

(జక్కుల శ్రీకాంత్ ప్రజా తీర్పు ప్రతినిధి) నవంబర్ 4



కరీంనగర్:సాహిత్య ప్రక్రియల విస్తృతితోనే సామాజిక చైతన్యం సాధ్యమవుతుందని శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు. ఉమేశ్ కుమార్ అన్నారు. కరీంనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) తెలుగు విభాగం, శాతవాహన విశ్వవిద్యాలయం తెలుగు విభాగం సంయుక్తంగా నిర్వహించిన "సామాజిక మాధ్యమాలు -- వివిధ ప్రక్రియలు -- రచనా విధానాలు" అనే రెండు రోజుల కార్యశాల బుధవారం ముగిసింది.ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ మాట్లాడుతూ, తనకు విద్యాబుద్ధులు నేర్పిన తెలుగు గురువును స్మరించుకున్నారు. తాను తెలుగు సబ్జెక్టులో ప్రథమ శ్రేణి విద్యార్థినని, తన విద్యార్థి దశను గుర్తు చేసుకున్నారు. ఈ కళాశాలలో చదువుతున్న మధ్యతరగతి విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సాహిత్యంలోని వివిధ ప్రక్రియల విస్తరణ ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావచ్చని పేర్కొన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాలు సమాజానికి దర్పణంగా నిలుస్తాయని అన్నారు. వాటిని సమాజానికి ఉపయోగపడేలా, ఉత్తమమైన సృజనాత్మక రచనలు చేసేందుకు విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో జ్ఞానం, సృజనాత్మకత పెంపొందించే లక్ష్యంతో కార్యశాల నిర్వహించడం సంతోషకరమన్నారు.తెలంగాణ ఉన్నత విద్యాశాఖ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు, టీజీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, మాతృభాషలో భావవ్యక్తీకరణ సులభంగా ఉంటుందని తెలిపారు. యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం అధికంగా ఉందని, వాటి ద్వారా విద్యార్థులు నైపుణ్యవంతమైన సృజనాత్మక రచనలు చేయాలని ఆకాంక్షించారు.తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ, రెండు రోజుల కార్యశాలలో రిసోర్స్ పర్సన్లు అందించిన విషయ పరిజ్ఞానం, నైపుణ్య విశేషాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి. రాజయ్య, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ రెడ్డి, తెలుగు విభాగ అధ్యాపకులు బూర్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రకాష్, రాపర్తి శ్రీనివాస్, మెట్టు వెంకటేశ్వర్లు, డాక్టర్ అశోక్, డాక్టర్ చైతన్య, డాక్టర్ భోజన్న, శంకర్, తన్నీరు సురేష్, కట్టా వేణు, బోగే అశోక్, గాయకులు పలిగిరి రాజేందర్‌తో పాటు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వేదికపై పారమిత విద్యార్థుల సత్తా.. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయుడికి గుర్తింపు

- మ్యూజిక్ బ్యాండ్‌లో ప్రథమ స్థానం.. ఇన్నోవేటివ్ టీచర్ ఫెలోషిప్‌కు లలిత్ మోహన్ సాహు ఎంపిక

కరీంనగర్, నవంబర్ 4 ప్రజా తీర్పు



అంతర్జాతీయ స్థాయిలో సంగీత పోటీల్లో ప్రతిభ చాటి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులతో పాటు, జాతీయ స్థాయిలో వినూత్న ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందిన లలిత్ మోహన్ సాహును విశ్రాంత ప్రధాన ఎన్నికల కమిషనర్ సి. పార్థసారథి ఘనంగా అభినందించారు. బుధవారం కరీంనగర్‌లోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆర్డీఓ షర్మిల, జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతిరావుతో కలిసి విద్యార్థులు, ఉపాధ్యాయుడిని సత్కరించారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ఐటీఎం యూనివర్సిటీలో అక్టోబర్ 23 నుంచి 28 వరకు నిర్వహించిన 21వ అంతర్జాతీయ సాంస్కృతిక ఉత్సవం 'ఉద్భవ్ ఉత్సవ్-2026'లో పారమిత హెరిటేజ్ పాఠశాల మ్యూజిక్ బ్యాండ్ బృందం అద్భుత ప్రతిభ కనబరిచి గ్రూప్ మ్యూజికల్ బ్యాండ్ విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. వివిధ దేశాలకు చెందిన సంగీత బృందాలతో పోటీపడి విజయం సాధించడం విశేషం. వాద్య సంగీతం సోలో విభాగంలో ఎనిమిదో తరగతి విద్యార్థి కిట్ల చరణ్ ప్రథమ స్థానం, ఏవీకే క్రితిక్ ద్వితీయ స్థానం సాధించారు. ఇదే పాఠశాలకు చెందిన సీనియర్ ఉపాధ్యాయుడు, ప్రాజెక్ట్స్ అండ్ ఇన్నోవేషన్ హెడ్ లలిత్ మోహన్ సాహు జాతీయ స్థాయిలో టాప్-10 వినూత్న ఉపాధ్యాయుల్లో ఒకరిగా ఎంపికయ్యారు. వివో ఇగ్నైట్ టీచర్ ఇన్నోవేషన్ ఫెలోషిప్-2026కు తెలంగాణ నుంచి ఎంపికైన ఏకైక ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందారు. దేశవ్యాప్తంగా సుమారు 37 వేల దరఖాస్తుల నుంచి కఠినమైన ఎంపిక ప్రక్రియ అనంతరం ఆయన ఈ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. అక్టోబర్ 28న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సంగీత ప్రతిభను చాటడం, ఉపాధ్యాయుడు జాతీయ స్థాయిలో వినూత్న బోధనా పద్ధతులకు గుర్తింపు పొందడం అభినందనీయమని ప్రముఖులు పేర్కొన్నారు. ఈ విజయాలు విద్యార్థుల సృజనాత్మకతకు, ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధితో పాటు ఉపాధ్యాయుల్లో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సాధించిన విజయాలు సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ సి. పార్థసారథి, ఆర్డీఓ షర్మిల, జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతిరావు, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్ వినోద్ రావు, ఉపాధ్యాయులు లలిత్ మోహన్ సాహు, జితుమణి శర్మ, కిరణ్ సాహు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచిర్యాల లో జరుగుతున్న యూనివర్సిటీ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్:

(అరికిల్లజయకుమార్,
ప్రజాతీర్పు,మంచిర్యాల)నవంబర్ 4



మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉషోదయ పాఠశాల క్రీడా మైదానంలో జఒ రామన్ డిగ్రీ ఒ పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాకతీయ యూనివర్సిటీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ శ్రీమతి సల్ల రమ్య మహేష్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని నాలుగు జిల్లాలకు చెందిన వివిధ కళాశాలల క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మేయర్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో క్రీడాకారులందరూ తమ ప్రతిభను చాటుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మరియు మంచిర్యాల జిల్లా పేరును రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించడం ద్వారా క్రీడారంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గంగవరపు వెంకటేశ్వర్లు,జఒ రామన్ కళాశాల పూర్వ అధ్యాపకులు కార్పొరేటర్ తాళ్ళ సంపత్ రెడ్డి,ఉమ్మడి ఆదిలాబాద్ తరపున టోర్నమెంట్ నిర్వహిస్తున్న రమణ సార్,జఒ రామన్ డిగ్రీ డపీజీ కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య,కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు,వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా నిర్వాహకులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



మంథని తహసీల్దార్ కార్యాలయంలో మూలన పడ్డ ప్రజావాణి దరఖాస్తులు

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్

మంథని, నవంబర్04 (ప్రజాతీర్పు)

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తుంటే, మంథని తహసీల్దార్ కార్యాలయంలో మాత్రం ఆ ఆదేశాలు అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మంథని మండలానికి చెందిన ఒక యువ రైతు తన భూ సమస్య పై మండల ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. సర్నేపల్లి సమీపంలోని సదరు శివారు సర్వే నెం.లో 2.28 గుంటల భూమికి సంబంధించి తమ తండ్రి పేరు మీద పట్టా పాస్ బుక్ ఇవ్వాలని కోరుతూ ఆగస్ట్ 31న దరఖాస్తు చేశాడు. దీనికి సంబంధించి ప్రభుత్వం డిపిడిపిఎల్ 31నంబర్ తో రసీదు ఇచ్చి, దరఖాస్తు మంథని ఎమ్మార్వో కార్యాలయానికి పంపబడిందని పేర్కొన్నారు. అయితే దరఖాస్తు చేసి మూడు నెలలు గడుస్తున్నా నేటి వరకు దరఖాస్తును కనీసం తెరిచి చూడలేదని, ఎలాంటి విచారణ జరపలేదని రైతు వాపోతున్నాడు. ప్రజావాణి అనేది ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కార్యక్రమం. కలెక్టర్ ప్రతి సోమవారం ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని పెండింగ్ లో ఉన్న మండల ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించేలా చూడాలని రైతులు కోరుతున్నారు.



ఎల్‌నినో' ముప్పు రానివ్వొద్దు.. తాగునీటికి ఇబ్బంది ఉండొద్దు! చైర్మన్ పుల్కం రాజు గారు.

(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) నవంబర్ 04

వేములవాడ పట్టణంలోని శాత్రాజుపల్లి రెండో వార్డులో బుధవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు గారు కమిషనర్ లోకేష్‌లు గారు,కలిసి మౌలిక వసతుల కల్పన పనులను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. వార్డులో సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వలు (డ్రైనేజీ) పురోగతితో పాటు పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించారు. కాలనీ వీధుల్లో సంచరిస్తూ త్రాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీల నిర్వహణ, పారిశుధ్యం తీరుపై ప్రజలను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య పనుల్లో ఎలాంటి అలసత్వం వహించకూడదని, ప్రతిరోజూ చెత్త సేకరణ సక్రమంగా జరగాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. ?పరిశీలన అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు గారు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో నీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉన్నందున, వార్డుల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరా వ్యవస్థలో ఎలాంటి ఆటంకాలు రాకుండా నిరంతరం పర్యవేక్షించాలని ?అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, పట్టణాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగుతున్నామని వారన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్ గారు, స్థానిక కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి గారు, సానిటరీ ఇన్స్పెక్టర్ సుకుమార్ మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ రాకేష్ గార్లు,మున్సిపల్ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రాకర్స్ షాపుల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- దీపావళి నేపథ్యంలో దుకాణ నిర్వాహకులకు భద్రతా సూచనలు
- ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- వర్ధన్నపేట ఎస్సై భోగం ప్రవీణ్ కుమార్

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయించే దుకాణాల నిర్వాహకులు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు, పోలీస్, అగ్నిమాపక శాఖ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

క్రాకర్స్ షాపుల్లో తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలు సంబంధిత అధికారుల నుంచి చట్టబద్ధమైన లైసెన్సులు, అనుమతులు పొందిన తర్వాతే బాణసంచా విక్రయించాలి. దుకాణాల్లో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇసుక బకెట్లు, నీటి సదుపాయం తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. దుకాణాల పరిసరాల్లో ధూమపానం, అగ్గిపుల్లలు వెలిగించడం పూర్తిగా నిషేధించాలి.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్నపిల్లలు పెద్దల పర్యవేక్షణ లేకుండా బాణసంచా కొనుగోలు చేయకుండా చూడాలి. ప్రభుత్వం అనుమతించిన నాణ్యమైన బాణసంచాను మాత్రమే విక్రయించాలి. నిషేధిత బాణసంచా విక్రయించకూడదు. పోలీస్, అగ్నిమాపక శాఖ, అంబులెన్స్ అత్యవసర ఫోన్ నంబర్లను దుకాణాల్లో అందరికీ కనిపించేలా ప్రదర్శించాలి.

నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

చిన్నపాటి నిర్లక్ష్యం కూడా భారీ అగ్ని ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. వ్యాపార లాభాల కంటే ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే క్రాకర్స్ షాపు నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- సరస్వతీ అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 4 (ప్రజాతీర్పు):



రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. పుష్కరాల నాటికి అన్ని అభివృద్ధి, నిర్మాణ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.బుధవారం బాసరలోని ఆలయ ఈవో కార్యాలయంలో పుష్కరాల ఏర్పాట్లు, సరస్వతీ అమ్మవారి ఆలయ నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పుష్కర ఘాట్ల మరమ్మతులు, నూతన ఘాట్ల నిర్మాణం, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు, పిండ ప్రదాన ప్రాంతం, పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రం, భక్తుల పార్కింగ్, వీఐపీ పార్కింగ్ తదితర పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, పుష్కరాలకు వచ్చే ప్రముఖుల వసతికి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి పనికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం సరస్వతీ అమ్మవారి ఆలయ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పనుల్లో జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.పుష్కరాల ఏర్పాట్లు, ఆలయ నిర్మాణ పనులను సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ సుభాష్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, ఆలయ ఈవో అంజనా దేవి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మరిపెడలో గంజాయి విక్రయాల గుట్టురట్టు

- రూ.లక్ష విలువైన 2 కిలోల గంజాయి స్వాధీనం..
- ముగ్గురు యువకుల అరెస్ట్

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



గంజాయి అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను మరిపెడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.లక్ష విలువైన 2 కిలోల గంజాయితో పాటు మూడు సెల్‌ఫోన్లు, డిజిటల్ వెయింగ్ మెషీన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించారు. మరిపెడ సీఐ ఎల్. పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్ఐ గండ్రాతి సతీష్ పోలీసు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా తొర్రూరు రోడ్డులోని మరిపెడ శివారులో డబుల్ బెడ్‌రూం ఇళ్ల సమీపంలో ముగ్గురు యువకులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించడంతో వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారి బ్యాగులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. పోలీసుల విచారణలో గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి మరిపెడ, మహబూబాబాద్, సూర్యాపేట, ఖమ్మం ప్రాంతాల్లో విక్రయించేందుకు సిద్ధమైనట్లు వెల్లడైందని సీఐ తెలిపారు. నిందితులను మరిపెడకు చెందిన పవార్ విజయ్ (20), భూపాలపల్లి జిల్లా దమరాచపల్లికి చెందిన కంది అభిరామ్, సూర్యాపేటకు చెందిన బానోత్ మణిదీపక్‌గా గుర్తించారు. వారి నుంచి 2 కిలోల గంజాయి, మూడు సెల్‌ఫోన్లు, డిజిటల్ వెయింగ్ మెషీన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

గంజాయి సమాచారం ఇస్తే రూ.5 వేల బహుమతి

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు లేదా ఇతర మత్తు ఎ ం ా ం ్ ల కార్యకలాపాలపై సమాచారం అందించే వారికి రూ.5 వేల నగదు బహుమతి అందజేస్తామని సీఐ పవన్ కుమార్ ప్రకటించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు 100 రోజుల ప్రచారం

మంథని, నవంబర్ 04 (ప్రజాతీర్పు)

పెద్దపల్లి జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ కోయ శ్రీహర్ష సూచనల మేరకు 100 రోజుల చదవడం, రాయడం ప్రచారం, జాతీయ విద్యా సామర్థ్యాల అంచనా కార్యక్రమం 2027 పై మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి పాఠశాలల సముదాయ సమావేశం నిర్వహించారు. సముదాయ ప్రధానోపాధ్యాయుడు ఆర్. రమేష్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా వనరుల వ్యక్తి ఎన్. రవి ఉపాధ్యాయులకు ప్రచార లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళికపై వివరించారు. జిల్లా వ్యాప్తంగా 2026 అక్టోబర్ 30 నుంచి 2027 ఫిబ్రవరి 28 వరకు 100 రోజులపాటు ఈ ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. తరగతి గదుల్లో నిర్వహించిన విద్యార్థుల సామర్థ్య పరీక్షల ద్వారా వారి అభ్యసన స్థాయిలను గుర్తించి, ప్రాథమిక అభ్యసన లోపాలను సరిదిద్దడమే ఈ ప్రచారం ప్రధాన ఉద్దేశమని వివరించారు. విద్యార్థుల్లో చదవడం, చదివిన విషయాన్ని అర్థం చేసుకునే నైపుణ్యాలు మెరుగ్గా ఉన్నప్పటికీ, సొంతంగా రాయడం, గణితంలో భాగహారం చేయడంలో మరింత శిక్షణ అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో రాత నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆరు దశల బోధనా విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఇందులో భాగంగా పరిశీలించడం, ఐదు ప్రశ్నలు ఒక ప్రాథమిక ప్రశ్న ద్వారా సమాచారాన్ని రాబట్టడం, పదాల జాబితా తయారు చేయడం, నమూనా చూపించడం, విద్యార్థులతో రాయించడం, చివరగా వారి రచనలను ఇతరులతో పంచుకోవడం వంటి దశలను క్రమపద్ధతిలో పాటించాలని తెలిపారు. ఈ విధానం ద్వారా విద్యార్థులు పదాల నుంచి వాక్యాలు రాయడం వరకు క్రమంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారని వివరించారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితంలో అవసరమైన సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా అభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల పురోగతిని అంచనా వేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వనరుల వ్యక్తులు లక్ష్మణ్, చంద్రశేఖర్, రాము, పాఠశాల సముదాయ వనరుల సమన్వయకర్తలు మల్లయ్య, స్వప్న, సుప్రజ, రాధికతో పాటు సముదాయ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న కాటం భాస్కర్‌కు ఘనసన్మానం

- మున్సిపల్ చైర్ పర్సన్ పెండెంశ్రీలక్ష్మీరామానంద్

నర్సంపేట రూరల్, నవంబర్ 04, ప్రజా తీర్పు ప్రతినిధి:

నర్సంపేట మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న కాటం భాస్కర్ కి నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ఘనంగా సన్మానించి ఆత్మీయవీడ్కోలుపలికారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ కాటం భాస్కర్ కమిషనర్‌గా ఆయన అందించిన సేవలను కొనియాడుతూ, నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసం చేసిన కృషిని ప్రశంసించారు. ప్రజలకు అందించిన సేవలు, విధుల పట్ల ఆయన చూపిన నిబద్ధతఅభినందనీయమని తెలిపారు..అనంతరం శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయనకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, కౌన్సిలర్లు బీరం భరత్ రెడ్డి, మాదాసి రవి, కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్, పున్నం నరసింహారెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ చీఖ× అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు.



డ్రగ్స్ నిర్మూలన కోసం భీమవరం నుంచి ఢిల్లీకి 63 ఏళ్ల మహిళ సైకిల్ యాత్ర

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా 63 ఏళ్ల వయసులో ఓ మహిళ చేపట్టిన సైకిల్ యాత్ర పలువురికి స్ఫూర్తినిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా భీమవరానికి చెందిన ఇందుపూరి విజయలక్ష్మి భీమవరం నుంచి దేశ రాజధాని ఢిల్లీ వరకు సైకిల్‌పై ప్రయాణిస్తూ యువతలో డ్రగ్స్ వ్యతిరేక చైతన్యం కల్పిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'నషా ముక్త్ భారత్' పిలుపుతో స్ఫూర్తి పొందిన విజయలక్ష్మి ఈ నెల 22న భీమవరంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద తన యాత్రను ప్రారంభించారు. యాత్రలో భాగంగా వరంగల్‌కు చేరుకున్న ఆమెకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈగల్ టీమ్ అధికారులు స్వాగతం పలికారు.

విద్యార్థులకు డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన

బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో విద్యార్థులతో సమావేశమైన విజయలక్ష్మి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక సమస్యలను వివరించారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితంలో విలువైన అవకాశాలను కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు, లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతోనూ మాట్లాడి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత భారతదేశ నిర్మాణం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.

డిసెంబర్ 10న ప్రధానిని కలవడమే లక్ష్యం: అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతను మర్యాదపూర్వకంగా కలిసిన విజయలక్ష్మి తన సైకిల్ యాత్ర ఉద్దేశాన్ని వివరించారు. డిసెంబర్ 10న ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి తన యాత్ర లక్ష్యాన్ని వివరించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రయాణంలో కనీసం లక్ష మంది విద్యార్థులకు మాదకద్రవ్యాల వ్యతిరేకంగా అవగాహన కల్పించాలన్న సంకల్పాన్ని వెల్లడించారు. విజయలక్ష్మి చేపట్టిన సామాజిక చైతన్య యాత్రను పోలీస్ కమిషనర్ అభినందించారు. అనంతరం జెండా ఊపి ఆమె తదుపరి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్‌పై వెళ్తున్న దంపతులను ఢీకొట్టిన మరో ద్విచక్ర వాహనదారుడు.. కేసు నమోదు

అతివేగం.. నిర్లక్ష్యంతో దంపతులకు గాయాలు

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో




అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దంపతులు గాయపడ్డారు. ఈ ఘటనపై సంగెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంగం ఎస్సై వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. సంగెం మండలం బిక్కోజినాయక్ తండాకు చెందిన గుగులోతు రవి (53), ఆయన భార్య పద్మ (49) నవంబర్ 1న మధ్యాహ్నం 12.45 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై బిక్కోజినాయక్ తండా నుంచి ఏలుగూరు స్టేషన్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో చిలుకమ్మ తండా క్రాస్ వద్దకు చేరుకోగానే ఎదురుగా వచ్చిన మరో ద్విచక్ర వాహనం వీరి వాహనాన్ని ఢీకొట్టింది. అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో పద్మకు తల, కాళ్లు, చేతులకు గాయాలు కాగా, రవి కుడి కాలుకు గాయమైంది. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనదారుడిని మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లైన్ తండాకు చెందిన గుగులోతు రవీందర్ (45)గా పోలీసులు గుర్తించారు. బాధితుడు రవి ఫిర్యాదు మేరకు రవీందర్‌పై బీఎన్ఎస్ సెక్షన్ 125(ఖ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సంగెం ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.



గ్రంథాలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నాం

మెదక్, నవంబర్ 04, (ప్రజా తీర్పు ప్రతినిధి):

జిల్లా గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి సుహాసిని రెడ్డి తెలిపారు. బుధవారం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో అధ్యక్షురాలు సుహాసిని రెడ్డి, కార్యదర్శి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి సంబంధించిన దాదాపు 21 అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. గ్రంథాలయంలో పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి పొదుపు, నీటి వనరుల సద్వినియోగంలో భాగంగా గ్రంథాలయానికి వచ్చే పాఠకుల కోసం తాగునీటి సౌకర్యాన్ని సంస్థ సొంత నిధులతో ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు సుహాసిని రెడ్డి, కార్యదర్శి మనోజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు సమక్షంలో నూతన తాగునీటి సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజుతో పాటు గ్రంథాలయ సంస్థ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



అర్హులైన రైతులకు బ్యాంకర్లు అండగా నిలవాలి

(జక్కుల శ్రీకాంత్ ప్రజా తీర్పు ప్రతినిధి) నవంబర్ 4

ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అర్హులైన రైతులకు బ్యాంకర్లు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. కరువు వేళ బ్యాంకు అధికారులు, సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, పంట రుణాల పునర్వ్యవస్థీకరణ ద్వారా రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించాలని సూచించారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఐడీఓసీలో ఆర్డీవోలు షర్మిల, జలకుమారితో కలిసి ఎల్‌డీఎం ఉమాశంకర్, ఆర్‌బీఐ ఏజీఎం చిరంజీవి, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్‌తో పాటు ఇతర బ్యాంకు ఉన్నతాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. రైతులకు అందించాల్సిన రుణ సదుపాయాలు, రుణాల పునర్వ్యవస్థీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్, హుజూరాబాద్ మండలాలను కరువు మండలాలుగా గుర్తించిందని తెలిపారు. పాక్షిక కరువు మండలాల్లో రైతుల రుణాలను 36 నెలల వరకు (ఏడాది మారటోరియం ం 24 నెలలు) మధ్యకాలిక రుణాలుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను ఆదేశించారు. కరువు పరిస్థితుల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రుణాల వాయిదాలు చెల్లించాలని ఒత్తిడి చేయవద్దని, బలవంతపు రుణ వసూళ్లకు పాల్పడకూడదని స్పష్టం చేశారు. అర్హులైన రైతులకు కొత్త రుణాలు అందించి వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలను ప్రోత్సహించాలని సూచించారు. మండలాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి రైతు వేదికలు, గ్రామసభల ద్వారా బ్యాంకులు అందిస్తున్న సేవలు, రుణ సదుపాయాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా రైతులకు అందించిన రుణాల వివరాలతో నివేదికలు సమర్పించాలని సూచించారు.

స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించాలి

జిల్లావ్యాప్తంగా అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉద్యానవన, మత్స్య, పశు సంవర్ధక శాఖల ద్వారా ప్రభుత్వం మంజూరు చేసే రుణాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేలా బ్యాంకు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.

ఆర్థిక సమ్మిళిత సంతృప్త ప్రచారంలో అందరూ పాల్గొనాలి

జిల్లాలో ప్రతి పౌరుడికి బ్యాంకింగ్, బీమా, పింఛను సదుపాయాలు అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఆర్థిక సమ్మిళిత సంతృప్త ప్రచారంలో ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు. బ్యాంకు ఖాతాల పునరుద్ధరణ, ఈ-కేవైసీ, బ్యాంకులు అందించే బీమా పథకాలు, ఇతర రుణ సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, బ్యాంకింగ్ సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 4 (ప్రజాతీర్పు):

జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల (ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్లు) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం, ఎన్ఆర్‌హెచ్ఎం నిధులతో మంజూరైన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మంజూరైనప్పటికీ ఇంకా ప్రారంభం కాని పనులకు సంబంధించి కారణాలను పరిశీలించి, వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నిర్దేశించిన గడువులోగా అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పూర్తయిన ఆరోగ్య ఉప కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రారంభోత్సవ ఏర్పాట్లు చేయాలని సూచించారు.



డిజిటల్ గవర్నెన్స్‌పై సిబ్బందికి అవగాహన కల్పించాలి

అనంతరం జిల్లా ఖజానా శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షించారు. డిజిటల్ గవర్నెన్స్ విధానంపై సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ విధానం ద్వారా పరిపాలనలో పారదర్శకత పెరగడంతో పాటు, ప్రభుత్వ కార్యక్రమాలను కాగిత రహితంగా నిర్వహించేందుకు వీలవుతుందని తెలిపారు. డిజిటల్ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, ఈఈ (పంచాయతీరాజ్) తుకారాం, జిల్లా ఖజానా శాఖ అధికారి సరోజ, పే అండ్ అకౌంట్స్ అధికారి చంద్రశేఖర్, ఎస్టీఓ రమేష్, మాస్టర్ ట్రైనర్ మనోహర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



తండాల అభివృద్ధికి బీఆర్ఎస్ హయాంలోనే ప్రాధాన్యం

- గిరిజనులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి
- అక్కన్నపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గుగులోతు రాజు నాయక్

హుస్నాబాద్ నవంబర్ 04 రవీందర్ ప్రజా తీర్పు

బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా అక్కన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు రాజు నాయక్ మండలంలోని పలు తండాల్లో బుధవారం పర్యటించారు. నూతనంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా హాథిరాం అంబానాయక్ తండా, శ్రీరామ్ తండా, సేవాలాల్ మహారాజ్ తండా, చౌటకుంట తండాలను సందర్శించి పార్టీ నాయకులు, కార్యకర్తలను కలిశారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ గిరిజన ఉప ప్రణాళిక నిధుల ద్వారా అక్కన్నపేట మండలంలోని తండాలకు అనుసంధాన రహదారులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గిరిజన కార్పొరేషన్ ఏర్పాటు, గిరిజన బంధు కింద రూ.12 లక్షల ఆర్థిక సాయం, తండాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించడం వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇరుగు రమేష్, భూక్య వీరన్న నాయక్, భూక్య రాజు నాయక్, సేవాలాల్ మహారాజ్ తండా నాయకులు బానోతు భాస్కర్ నాయక్, బానోతు తిరుపతి నాయక్, హాథిరాం అంబానాయక్ తండా నాయకులు లునావత్ జుమ్లా, బీమా, శ్రీరామ్ తండా నాయకులు బానోతు విజయ్, మహిళలు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

సీఈసీ, ఈసీలకు 'సంపూర్ణ రక్షణ' రాజ్యాంగ విరుద్ధం!

పిల్‌పై సుప్రీంకోర్టు నోటీసులు జారీ

ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ), ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు కల్పించిన సంపూర్ణ రక్షణను సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)పై సుప్రీంకోర్టు బుధవారం కేంద్రం, ఎన్నికల సంఘానికి నోటీసు జారీ చేసింది. చట్టంలోని సెక్షన్ 16 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై స్పందనలను కోరింది. 2023లో పార్లమెంట్ ఆమోదించిన చట్టం సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్లకు వారి పదవీకాలంలో అధికారిక హోదాలో తీసుకున్న చర్యల విషయంలో చట్టపరమైన రక్షణను కల్పిస్తుంది. కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఇటీవలి నిరసనల సందర్భంగా ఈ నిబంధన తీవ్ర వివాదాస్పద అంశంగా మారింది.



పేద మధ్య తరగతి విద్యార్థులకు ఎంతో మేలు అల్పాహార పథకం

చిన్నముల్కనూర్ సర్పంచ్ సాంబారి భారతమ్మ

హుస్నాబాద్ నవంబర్ 04 రవీందర్ ప్రజా తీర్పు

పేద, మధ్యతరగతి విద్యార్థులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం కల్పించిన అల్పాహార పథకం విశిష్టమైనదని చిన్న ముల్కనూర్ గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ – కొమురయ్య అన్నారు. చిగురుమామిడి మండలంలోని చిన్నముల్కనూర్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార నాణ్యతను,అక్కడ ఉన్న వసతులను ఆమె స్వయంగా తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తపరిచారు.అనంతరం సర్పంచ్ సాంబారీ భారతమ్మ మాట్లాడుతూ, చిగురుమామిడి మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.ఈ పథకం ద్వారా పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఉదయం పూట నాణ్యమైన అల్పాహారం తీసుకోవడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని, తద్వారా చదువుపై మరింత ఏకాగ్రత చూపించే అవకాశం ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. పాఠశాలల్లో విద్యార్థులకు నిరంతరం మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందేలా అధికారులు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్, ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

చేదెక్కిన చక్కెర.. పండుగ సీజన్‌లో కిలోపై రూ.4 పెంపు



పండుగ సీజన్‌లో ప్రతి ఇంట్లో తప్పనిసరిగా వినియోగించే చక్కెర ధర పెరిగింది. హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో గత నెలతో పోలిస్తే కిలో ధర రూ.4కు పైగా పెరిగింది. పండుగ సీజన్‌ను పురస్కరించుని సరఫరా కొరతను తగ్గించడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలితానివ్వలేదు. దీంతో రిటైల్, హోల్‌సేల్ మార్కెట్‌లో సగటున కిలో ధర రూ.59.50, రూ.55.40 పలుకుతున్నట్టు వినియోగదారుల వ్యవహారాల శాఖ డాటా తెలియజేస్తున్నది.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- సంక్షేమ పథకాలు ఆగకుండా పేదలకు అందించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) నవంబర్04

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని సుమారు రూ.45 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టినప్పటికీ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేస్తోందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం నిలిచిపోతుందని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసినప్పటికీ, ప్రభుత్వం ఎక్కడా ఈ పథకాన్ని నిలిపివేయలేదని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారాలకు బీఆర్ఎస్ పార్టీ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో ఇప్పటివరకు 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.175 కోట్ల నిధులను లబ్ధిదారులకు అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిపిరిపెట్టి రాజేష్ మరియు వివిధ గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఏల్ నీనో ఎఫెక్ట్ నేపథ్యంలో తాగునీటికి ముందస్తు కార్యాచరణ కలెక్టర్

- హవేలీ ఘన్పూర్ మండలం సర్ధన గ్రామంలో చెక్ డ్యాం పరిశీలన
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, నవంబర్ 04,ప్రజా తీర్పు ప్రతినిధి):



ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉండటంతో మెదక్ జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలకు సిద్ధమవుతోంది. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఈ నేపథ్యంలో హవేళి ఘన్‌పూర్ మండలం సర్ధన గ్రామంలోని చెక్‌డ్యామ్‌ను మిషన్ భగీరథ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం, తాసిల్దార్ సింధు రేణుక , గ్రామ సర్పంచ్ వినోద,ఎలక్ట్రిసిటీ డి .ఈ రామేశ్వర స్వామి, మిషన్ భగీరథ ఈ.ఈ సంపత్ కుమార్,ఇంట్రా డి ఈ నరేష్ గ్రామస్తులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిషన్ భగీరథ గ్రిడ్ సిబ్బంది ప్రత్యామ్నాయ నీటి సరఫరాకై ఏర్పాటుచేసిన మ్యాప్ పరిశీలిస్తూ పలు కీలక సూచనలు చేశారు డిసెంబర్ తర్వాత సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా నిలిచిపోయే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమస్యను ముందుగానే అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మెదక్ జిల్లాకు రూ.42 కోట్ల నిధులు మంజూరు చేసిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా సర్ధన చెక్‌డ్యామ్ వద్ద ప్రత్యేక గ్రిడ్ ఏర్పాటు చేసి, అక్కడి నుంచి సుమారు 3.5 కిలోమీటర్ల మేర జక్కన్నపేట గ్రామం వరకు పైప్‌లైన్ కనెక్షన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా 33 గ్రామాలకు ప్రతిరోజూ ఒక్కొక్కరికి 55 లీటర్ల చొప్పున తాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు. అంతేకాకుండా సర్ధన డ్యామ్‌తో పాటు పొడ్చాన్‌పల్లి, కొత్తపల్లి, మిన్‌పూర్ చెక్‌డ్యామ్‌ల వద్ద కూడా గ్రిడ్ వ్యవస్థలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ నీటి వనరులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఏల్ నీనో ఎఫెక్ట్ ఉన్న నేపథ్యంలో నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ సూచించారు. గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న మిషన్ భగీరథ నల్లాలను డమ్మీ చేయాలని, దీని వల్ల నేటి వృధాను అరికట్టాలనిసూచించారు.సంబంధిత సర్పంచులు గ్రామాలలో గ్రామసభలలో తీర్మానించుకొని సింగిల్, త్రీఫేస్ మోటార్లు నిర్దిష్ట సమయంలోనే ఆన్ చేసి నీటి విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మిగతా సమయాలలో మోటార్ ఆఫ్ చేసి పెట్టుకోవాలన్నారు ఇందువల్ల బోర్లలో భూగర్భ జలాలు సమృద్ధిగా పెరుగుతాయన్నారు. అంతేకాకుండా విద్యుత్ పొదుపుఅవుతుందన్నారు. గ్రామాలలో ఉన్న త్రీఫేస్ మోటార్ నుండి నీటిని .ా.ఎ.= ట్యాంక్ కి వినియోగించుకోవాలని త్రీఫేస్, సింగల్ ఫేస్ కరెంటు మరమ్మత్తులు గ్రామాలలో బోర్లు ఫ్లసింగ్ , డిపెన్ నింగ్ , హై రింగ్ సంబంధిత విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి లభ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా పరిస్థితులను నిరంతరం అంచనా వేస్తూ, దీర్ఘకాలిక సమస్యలు ఉన్న ఆవాసాల్లో సరఫరా అంతరాయాలను ముందుగానే గుర్తించాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఎల్‌నినో ప్రభావాన్నిఎదుర్కొనేందుకు మెదక్ జిల్లాలో చేపడుతున్న చర్యలు కేవలం తాత్కాలిక నీటి కొరతను అధిగమించేందుకు మాత్రమే కాకుండా భవిష్యత్తు తరాలకు నీటి వనరులను అందుబాటులో ఉంచేందుకు ఉపయోగపడనున్నాయి. అని వివరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ పోలీసులకు దర్యాప్తు నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ

- 12 రోజుల పాటు ఎస్సైలు, స్టేషన్ రైటర్లకు శిక్షణ తరగతులు

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కేసుల దర్యాప్తు నాణ్యతను పెంచడంతో పాటు, కోర్టుల్లో నేరాలను పకడ్బందీగా నిరూపించేలా పోలీసు అధికారులకు అందించిన 12 రోజుల ప్రత్యేక శిక్షణ బుధవారం ముగిసింది. పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అక్టోబర్ 22న ప్రారంభమైన ఈ శిక్షణలో ఎస్సైలు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు. కేసుల దర్యాప్తు విధానం, శాస్త్రీయ ఆధారాల సేకరణ, సాక్షుల విచారణ, వివిధ శాఖల నుంచి ఆధారాల సేకరణ, చార్జిషీట్ల తయారీ, కోర్టు విచారణ సమయంలో సాక్షుల హాజరు వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించారు. కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా, సేకరించిన ఆధారాల ఆధారంగా నేరం నిరూపితమై బాధ్యులకు శిక్ష పడేలా దర్యాప్తు సాగించాల్సిన అవసరాన్ని శిక్షణలో వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు, పక్కా ఆధారాల సేకరణ, సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. దర్యాప్తులో చట్టపరమైన విధానాలను కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. అధికారుల పనితీరు, దర్యాప్తు ప్రతిభ, కేసుల పరిష్కారంలో సాధించే ఫలితాల ఆధారంగా ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు, రివార్డులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఇతర పోలీస్ అధికారులు, ఎస్సైలు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.





లక్ష్యం 259.. ప్రస్తుతం 13/2

సొంతగడ్డపై జరుగుతున్న రంజీ మ్యాచ్‌లో హైదరాబాద్‌ను మరో విజయం ఊరిస్తున్నది. రంజీ ఎలైట్ గ్రూప్-బీ మ్యాచ్‌లో ఛత్తీస్‌గఢ్.. ఆతిథ్య జట్టు ఎదుట 259 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. బంతి ఆధిపత్యం చెలాయిస్తున్న పోరులో మూడో రోజు ఆట ముగిసే సమయానికి హైదరాబాద్ 5 ఓవర్లకే రెండు వికెట్లు కోల్పోయి 13 రన్స్ చేసింది. ఆ జట్టు విజయానికి 246 రన్స్ కావాలి. అభిరాథ్ రెడ్డి (8 బ్యాటింగ్), రాధేశ్ (3 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. మూడో రోజు 275/9 ఓవర్‌నైట్ స్కోరుతో ఆట మొదలెట్టిన హైదరాబాద్ 280 రన్స్‌కే ఆలౌటై ప్రత్యర్థికి 4 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సమర్పించుకుంది. రెండో ఇన్నింగ్స్‌లో ఛత్తీస్‌గఢ్.. రక్షణ్ రెడ్డి (3/45), అనికేత్ రెడ్డి (3/68), రుతిక్ యాదవ్ (2/35) విజృంభించడంతో 254 రన్స్‌కే పరిమితమైంది. మయాంక్ వర్మ (81), సంజీత్ దేశాయ్ (51) అర్ధ శతకాలతో ఆదుకోగా ఆఖర్లో ధర్మేంద్రసిన్హ్ (38) విలువైన పరుగులు చేశాడు.



ఫైనల్‌కు భారత్ సెమీస్‌లో సౌత్‌కొరియాపై గెలుపు

స్వదేశంలో జరుగుతున్న హాకీ ఆసియా చాంపియన్స్ ట్రోఫీ లీగ్ దశలో ఓటమెరుగకుండా నాకౌట్‌కు చేరుకున్న భారత్.. బుధవారం జరిగిన రెండో సెమీస్‌లో 8-1తో సౌత్‌కొరియాను ఓడించి టైటిల్ పోరుకు సిద్ధమైంది. భారత్ తరఫున షీలానంద్ (4, 13వ నిమిషాల్లో), దిల్‌ప్రీత్ (21, 25) తలా రెండు గోల్స్ చేయగా హర్మన్‌ప్రీత్ (9), సుఖ్‌జీత్ (21), అంగద్ (36), వివేక్ సాగర్ (54) చెరో గోల్ కొట్టారు. కొరియా నుంచి హాన్ సంగ్‌జున్ (9) ఒక్కడే గోల్ చేశాడు. తొలి సెమీస్‌లో జపాన్.. మలేషియాను ఓడించింది. గురువారం జరుగబోయే ఫైనల్‌లో భారత్, జపాన్ టైటిల్ పోరులో అమీతుమీ తేల్చుకోనున్నాయి.

నూతన కమిషనర్‌కు ఘన స్వాగతం పలికిన

-మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

నర్సంపేట నవంబర్ 4 (ప్రజా తీర్పు క్రైమ్ న్యూస్ ప్రతినిధి)

నర్సంపేట మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ కంచర్ల నరేష్ రెడ్డి కీ నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ , వైస్ చైర్మన్ శ్రీ గంధం నరేందర్ గుప్తా , ఘనంగా స్వాగతం పలికారు.. అనంతరం కమిషనర్ కంచర్ల నరేష్ రెడ్డి కీ శాలువా కప్పి ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నూతన కమిషనర్ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణ అభివృద్ధి మరింత వేగవంతం కావాలని, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించాలని ఆకాంక్షించారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పనలో సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పున్నం నరసింహారెడ్డి, సలావుద్దీన్ అయాబ్ ఖాన్, మాదాసి రవి, బీరం భరత్ రెడ్డి, కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు..



ఆమె ఒక మెరుపు.. ఒక పటాక..

తెలుగందం శ్రీలీలను అద్భుతమైన అవకాశం వరించింది. సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా, అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో నటలోకనాయకుడు కమల్‌హాసన్, ఆర్.మహేంద్రన్ కలిసి నిర్మిస్తున్న 'ధర్మన్' సినిమాలో ఆమె కీలకపాత్ర పోషిస్తున్నది. గత కొన్ని రోజులుగా 'ధర్మన్'లో శ్రీలీల నటిస్తున్నట్టు సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఈ విషయాన్ని అధికారికంగా చిత్రబృందం ధృవీకరించింది. ఈ సందర్భంగా శ్రీలీలకు స్వాగతం పలుకుతూ, ఈ సినిమాలోని ఆమె పాత్రను పరిచయం చేస్తూ ఓ గ్లింప్స్‌ని బుధవారం మేకర్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో శ్రీలీల ఆకట్టుకునే అవతారంలో కనిపించి, సినిమాపై ఆసక్తిని పెంచారు. అనిరుధ్ రవిచందర్ అందించిన క్లాసికల్ మ్యూజిక్ ఆమె పరిచయ సన్నివేశాలకు మరింత అందాన్ని తెచ్చింది.



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ 'టైసన్ నాయుడు' నుంచి 'మదరాసి రబ్బరు బొమ్మ' మాస్ ఫోక్ సాంగ్ అప్‌డేట్!

టాలీవుడ్ యువ నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కథానాయకుడిగా టాలెంటెడ్ డైరెక్టర్ సాగర్ కె చంద్ర దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టైసన్ నాయుడు'. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, టైటిల్ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.

క్యూట్‌గా.. బబ్లీగా.. కాస్తంత చలాకీగా..



'నా మూలాలు కర్నాటక అయినా.. పుట్టిపెరిగింది మాత్రం హైదరాబాద్‌లోనే. చిన్నప్పట్నుంచీ శ్రీదేవిగారంటే ఇష్టం. ఆమెను చూసే నటన, నాట్యం నేర్చుకున్నా. ఫారిన్‌లో చదువుతూ కూడా థియేటర్‌ని వదల్లేదు. 'జగమే సంగీతం' వెబ్ సిరీస్‌తో నా కెరీర్ మొదలైంది. లీడ్ హీరోయిన్‌గా నా తొలి సినిమా 'దొంగ నా కొడుకు'. తొలిసారి బిగ్ స్క్రీన్‌పై నన్నునేను చూసుకోబోతున్నందుకు ఎక్సయిటెడ్‌గా ఉంది' అని కథానాయిక సుష్మితా శెట్టి అన్నారు. మౌళి తనూజ్ ప్రశాంత్‌కి జోడీగా ఆమె నటించిన క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ 'దొంగ నా కొడుకు'. శ్రీను కంబాల దర్శకుడు. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈచిత్రం ఈ నెల 13న విడుదల కానున్నది



కుర్రాళ్లు మెరవగా.. కింగ్ కొట్టగా.. తొలి వన్డేలో భారత్ ఘన విజయం

సత్తా చాటిన అన్షుల్, బ్రార్, అర్ష్‌దీప్

టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్‌పై పంజా విసిరిన భారత్ వన్డే ఫార్మాట్‌లోనూ అదరగొట్టింది. చిన్న మైదానంలో మన పేస్ దళంపై ఉన్న అపనమ్మకాన్ని పటా పంచలు చేస్తూ యువ పేసర్లు అర్ష్‌దీప్ సింగ్ (4/70), గుర్నూర్ బ్రార్ (3/44), అన్షుల్ కాంబోజ్ (2/22) బంతితో మెప్పిస్తే.. ఛేజ్ కింగ్ విరాట్ కోహ్లీ (51 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్‌తో 74) తన పుట్టిన రోజుకు ముందే అభిమానులకు బర్త్‌డే గిఫ్ట్ ఇస్తూ క్లాసిక్ ఇన్నింగ్స్‌తో సత్తా చాటాడు. దాంతో బుధవారం జరిగిన తొలి వన్డేలో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 5 వికెట్ల తేడాతో కివీస్‌ను చిత్తు చేసిన టీమిండియా ఐదు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ పోరులో తొలుత భారత పేస్ దెబ్బకు కివీస్ 40.2 ఓవర్లలో 185 పరుగులకే కుప్పకూలింది. టిమ్ సిఫర్ట్ (38), గ్లెన్ ఫిలిప్స్ (30), డారిల్ మిచెల్ (28) మాత్రమే పోరాడారు. వర్షం కారణంగా 32 ఓవర్లలో 143 పరుగులుగా సవరించిన లక్ష్యాన్ని భారత్ 5 వికెట్లు కోల్పోయి 22.4 ఓవర్లలోనే ఛేదించింది. కోహ్లీతో పాటు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (37) కూడా రాణించాడు. అన్షుల్ కాంబోజ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య రెండో వన్డే శనివారం వెల్లింగ్టన్‌లో జరుగుతుంది.

చెలరేగిన పేస్ దళం

సీనియర్ పేసర్లు బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ గైర్హాజరీలో భారత్-ఏ తరఫున ఆడిన సిరాజ్‌కు విశ్రాంతి ఇచ్చిన కెప్టెన్ గిల్, హెడ్ కోచ్ గంభీర్ కేవలం 29 వన్డేల సంయుక్త అనుభవం ఉన్న యువ పేస్ దళాన్ని బరిలోకి దించింది. వారి నమ్మకాన్ని నిలబెడుతూ పంజాబ్ జోడీ అర్ష్‌దీప్ సింగ్, 6 అడుగుల 5 అంగుళాల పొడగరి బ్రార్ కివీస్ బ్యాటర్లను తీవ్రంగా భయపెట్టారు. పవర్‌ప్లేలో అదరగొట్టిన అర్ష్‌దీప్... షార్ట్ లెంగ్త్ బాల్‌తో విల్ యంగ్ (9) ఆపై హెన్రీ నికోల్స్ (9)ను ఔట్ చేసి న్యూజిలాండ్‌ను దెబ్బతీశాడు. ఫీల్డింగ్ మారిన తర్వాత బంతిని అందుకున్న బ్రార్ తన ఎత్తును ఉపయోగిస్తూ వేగవంతమైన బౌన్స్ బంతులతో కివీస్‌ను వణికించాడు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020